టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor
TEXMO
ఒకసంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ 1.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 302063

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 51 : సంచిక 202

"విశాఖ పోర్ మిల్సు" వారి
ప్రఖ్యాతిపొందిన 'నాగబ్రాండ్' ఎల్లప్పుడు
మైదా, రవ్వా, గట్టిపదార్థములకు వాడండి
విశాఖ పోర్ మిల్సు

మంగళవారం 27-10-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

తాలూకా కేంద్రాలలో ఆస్పత్రుల అభివృద్ధికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో కృషి

రాష్ట్రప్రభుత్వ సంకల్పం: ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ ప్రకటన

వైద్య ఆరోగ్యశాఖలవిలీనం పైఇంకా నిర్ణయమేదీ జరగలేదని వివరణ : ఉస్మానియా ఆస్పత్రిపై ఫిర్యాదుల పరిశీలన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 26 :

వచ్చే ఆర్థికసంవత్సరములో తాలూకా కేంద్రాలలోని ఆస్పత్రులను అభివృద్ధిచేయటానికి ప్రభుత్వం సంకల్పించిందని ఆరోగ్య వైద్యశాఖలమంత్రి ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్ అన్నారు.

ఆరోగ్య వైద్యశాఖలను ఏకంచేయాలనే ప్రతిపాదన ఇంకా పరిశీలనలోనే వున్నదనీ, నిర్ణయమేమీ జరగలేదనీ మంత్రి నేడు సచివాలయంలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో డాక్టర్లుగా జి. సి. ఐ. ఎం. లను నియమించేందుకు ఆ కేంద్రాలకు ఆర్థిక సహాయం చేస్తున్న సమితి సంస్థ అంగీకరించలేదనీ, ఎం. బి. బి. ఎస్-లనే నియమించాలని ఆ సంస్థ పట్టుబడుతున్నదనీ ఒక ప్రశ్నకు మంత్రి జవాబుచెప్పారు.

రాజధానిలో ఉస్మానియా జనరల్ ఆస్పత్రి నిర్వహణగురించి ఫిర్యాదులపై ప్రభుత్వశాఖ అధ్వర్యాన దర్యాప్తు జరిపిస్తున్నారనీ, అవసరమైన చర్యలు తీసుకొంటారనీ మంత్రి చెప్పారు. ఈ సందర్భంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం కూడా కొన్ని సంగతులు తమ దృష్టికి తెచ్చారనీ, వాటినిగురించి విచారించి తగు చర్య గైకొంటున్నామన్నారు.

కాశ్మీర్‌లో జరిగిన రాష్ట్ర ఆరోగ్యమంత్రుల సమావేశంలో పాల్గొని శ్రీ శివరామ ప్రసాద్ ఇటీవలే తిరిగి వచ్చారు.

ఆహార ధాన్యాల ధరల నిర్ణయం

రైతులను సంప్రతించాలని కర్షక సమాజం సూచన

భువనేశ్వర్ అక్టోబర్ 26: ఆహార ధాన్యాల ధరలు నిజంగా రైతులకు లాభదాయకంగా వుండాలంటే వాటిని రైతులతో సంప్రతించి నిర్ణయించాలని అఖిల భారత కర్షక సమాజం ప్రభుత్వాన్ని కోరింది.

రైతులకు లాభదాయకంగా, ప్రోత్సాహకరంగా ధరలు వుంటేనే ఆహారోత్పత్తి అధికమవుతుందనేది ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించటం, వర్షం సరియైనదే అయితే ప్రస్తుతం నిర్ణయించిన ధరలుపైన పేర్కొన్నవాటిలో సిఫారసుకింద్రికి రావనీ ఈ సమాజం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

చిలీ అధ్యక్షుడు

కాంటియాగో, అక్టోబర్ 26 : సెనెటర్ ఎడ్వర్డో ఫ్రెయ్ చిలీ రిపబ్లిక్ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈయన నవంబరు 3 నుండి ఈ పదవి 6 సంవత్సరాలపాటు నిర్వహిస్తారు.

నిర్ణయించిన దరలకుమించి అమ్మేవర్తకులపై కఠిన చర్య

రాష్ట్రప్రభుత్వాలకు ప్రధానమంత్రి హెచ్చరిక: ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సభ ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 26 :

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా ఎక్కువ ధరలకు ఆహార ధాన్యాలు విక్రయించే వర్తకులను అవ్యాజకప్పుడు విచారించి శిక్షించాలని ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రప్రభుత్వాలను హెచ్చరించారు.

ఇవాళ రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆహారమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, దోషులైనవర్తకులను త్వరగా, కఠినంగా శిక్షించాలని కూడా ప్రధానమంత్రి కోరారు.

వచ్చే సంవత్సరానికి ఆహారవిధానం విషయంలో ముఖ్యమైన నిర్ణయాలు చేసేందుకు ఈ ఉదయం ఈ సమావేశం ప్రారంభమైంది. వాటిగురించి గంటలసేపు చర్చించిన తరువాత మధ్యాహ్నానికి వాయిదాపడింది. ప్రధానమంత్రి ప్రారంభోపన్యాసం చేసిన తరువాత కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

ఆహారధాన్యాలకు మరీ ఒత్తిడి ఉండే ప్రాంతాలను-అంటే రాష్ట్ర రాజధాని నగరాలు, కేరళ రాష్ట్రం మొదలైనవాటిని కోటాయింపుగావేసి, అక్కడ ఒకరకమైన రేషనింగ్ ఏర్పాటుచేయాలనీ, గూడు నిమిటీచేసిన ఫార్ము విషయమై ఈ సమావేశంలో నిర్ణయం చేస్తారు. ఇటీవల ప్రకటించిన ధరలు సంగతికూడా చర్చకు వస్తుంది.

ముందు బొంబాయి కలకత్తాలలో ఆహారధాన్యాలపై పూర్తిగా కంట్రోలు, రేషనింగ్ నిర్వహించారనీ, ఇప్పుడు కలకత్తాలో ఆహారధాన్యాల సంపిటిపై ఇంకా మంచి కంట్రోలు ఉన్నది. దానిని పూర్తి కంట్రోలు క్రింద మార్చాలి. అలాగే బొంబాయిలో కూడా చేయాలి. ఆ తరువాత 10 లక్షలకు మించి జనాభాఉన్న నగరాలలో కంట్రోలు రేషనింగ్ పెట్టే విషయం ఆలోచించవచ్చు" అని ప్రధానమంత్రి అన్నారు.

ఢిల్లీకి ముఖ్యమంత్రి ప్రయాణం

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

[illegible], అక్టోబరు 26 : ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి గత [illegible] ఢిల్లీ వెళ్ళారు. వేడుకలు [illegible] సమావేశాలలో [illegible] జరిగే జాతీయ సమావేశానికూడా [illegible] ప్రధానమంత్రి [illegible] వస్తుంటారు. వరద [illegible] సహాయంగురించి చర్చిస్తారు. బహుశః ఈ విషయమై ప్రధాని శ్రీ శాస్త్రినికూడా కలుసుకుని మాట్లాడవచ్చు.

ఆర్థిక సహాయం వివరాలనుగురించి పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావుతో ముఖ్యమంత్రి నిన్న ఇక్కడ మాట్లాడారు. 30 వ తేదీన ముఖ్యమంత్రి తిరిగి వస్తారు.

23 నుంచి సత్యాగ్రహం

కటక్, అక్టోబరు 26: ఇచ్చాపురం కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థులు సత్యాగ్రహం చేసి, దాదాపు 53 మంది ఇంతవరకు అరెస్టు అయినారు. ఈ సత్యాగ్రహం అక్టోబరు 23 న ప్రారంభింపబడింది.

కెన్యాలో ఆసియన్లు

టాంమ్బోయా హెచ్చరిక

నైరోబీ, అక్టోబర్ 26 : కెన్యాలో నివసిస్తున్న ఆసియా జాతిజనం పెద్ద అపరాధులని వారు ఆఫ్రికా నాయకులనన్నిన్నూ, ఆఫ్రికా ప్రజలను న్యూనంగా చూస్తున్నారనీ, వారు ఈ వైఖరిని మార్చుకొని ఆఫ్రికన్ దేశనిర్మాణ కార్యకలాపాలలో తోడ్పడటం మంచిదని కెన్యా న్యాయమంత్రి శ్రీ టాంమ్బోయా హెచ్చరించారు.

భారతీయులుచేసే తేనీటి విందులకు కెన్యా మంత్రులు హాజరు కారాదని నిశ్చయించబడినట్లు గూడా ఆయన తెలియజేశారు.

పి. వి. జి. రాజు ఆరోగ్యం: బీహార్ గవర్నర్ పరామర్శ

హైదరాబాదు, అక్టోబర్ 26 : బీహారు గవర్నరు శ్రీ ఎం. అనంతశయనంఅయ్యంగారు నిన్న రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును వారి నివాసంవద్ద చూశారు. శ్రీ రాజు ఆరోగ్యం మెరుగవుతున్నది.

ఆహారపరిస్థితిపై చర్చకు అసెంబ్లీ అవసర సమావేశం

మైసూరు ప్రతిపక్ష నాయకుని కోర్కె : ప్రధాని శ్రీ శాస్త్రికి తంతివార్త

బెంగుళూరు, అక్టోబర్ 26 : రాష్ట్రంలో ఏర్పడిన ఆహార క్లిష్టపరిస్థితిని గూర్చి చర్చించే నిమిత్తము శాసనసభ అత్యవసర సమావేశాన్ని జరపాలని, తక్షణంకే శ్రీ విజలింగప్ప మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని మైసూరు శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ శివప్ప నిన్న కోరారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆగస్టునుండి జరిగిన సంఘటనలను ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్. మద్రాసు రాష్ట్రాలనుండి వచ్చిన ఆహారధాన్యాలను కొందరు టోకు వ్యాపారులకు కేటాయించడంలో ప్రభుత్వము భేదభావాలు చూపించిందని కాంగ్రెసువాదులు సహకారసంఘాలను దురిపించారనీ శ్రీ శివప్ప ఆరోపించారు. కిన్నిచోట్ల ఆహారపదార్థాలు అక్రమంగా జరిపిన దాడులనుండి 400 మందిని ప్రభుత్వము జైలులో ఉంచిందనీ, వారికి జామీనుకూడా లేకుండా చేసిందనీ ఆయన విమర్శించారు.

దేశంలో ఆహారపరిస్థితిగూర్చి చర్చించే నిమిత్తము పార్లమెంటు అవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ముల్కా గోవిందరెడ్డి (ఎం. పి.) ప్రధాని శ్రీ శాస్త్రికి తంతివార్త పంపారు.

అర్ధరాత్రినుండి 'క్యూ'లో నిల్చొని ప్రయోజనంలేకపోగా నిన్న 2 వేలమంది స్త్రీలు పురుషులు ఊరేగింపుగా రివెన్యూ మంత్రి శ్రీ కృష్ణప్పనాయకుడివద్దకు వెళ్ళి, వెంటనే తమకు ఆహారధాన్యాలు సప్లయి చేయవలసిందిగా కోరారు. మంత్రి ఇంటలేరు. తాగడానికి మంచినీళ్ళు యివ్వమంటూ, ఆహారధాన్యాలు సప్లయిచేయలేకపోతే మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతూ స్త్రీలు నినాదాలుచేశారు. ఈ సంఘటన జరిగిన తరువాత మంత్రిగారి యింటికెదురుగా వారికి ఆహారధాన్యాలు పంచిపెట్టడం జరిగింది. సహకారసంఘాలముందు నేలారి ప్రజలు నిల్చొని వుంటున్నారు. క్యూ నిలుస్తున్నది.

ఎవరెస్టు దగ్గర విమానాశ్రయం

ఇంకొ నెలలో పూర్తి

లండన్, అక్టోబరు 26: ఎవరెస్టు శిఖరానికి 10 మైళ్లదూరంలో ఒక చిన్న విమానాశ్రయాన్ని ఈ మాసాంతంలోగా పూర్తి చేయడానికి సంకల్పించారని ఆక్లాండ్ నుంచి (న్యూజిలాండ్) వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆ ప్రాంతంలో ఇదే మొదటి విమానాశ్రయం. 19600 అడుగుల ఎత్తున నిర్మించబడుతున్నది. 1400 అడుగుల పొడుగు వుంటుంది.

ఈ విమానాశ్రయం ఖుంజంగ్‌కు సమీపంలో వున్న ఎక్కువద్ద నిర్మిస్తున్నారు. ఇందులో న్యూజిలాండు బ్రిటన్, అమెరికా, భారత్ పేపల్‌లకు చెందిన 15 మంది పర్వతారోహకులు తోడ్పడుతున్నారు.



సింహళంలో భారతీయ సంతతికి చెందిన ప్రజల భవితవ్యాన్నిగూర్చి, తదితర విషయాలనుగూర్చి ప్రస్తుతం న్యూఢిల్లీలో ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నాయకత్వాన ఉన్నతస్థాయి సమాలోచనలు జరుగుతున్నాయి. 24 వ తేదీన ఈ చర్చలు ప్రారంభమయ్యేముందు ప్రధానమంత్రి భవనంలో, ఉభయదేశాల ప్రధానులు ఇష్టాగోష్ఠి మంతనాలు జరుపుతున్నట్టు కన్పిస్తున్నారు. విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌నుకూడా చిత్రంలో చూడవచ్చు.

డాక్టర్ బిరుదు

విజయవాడ, అక్టోబర్ 24 : తమ డాక్టర్ బిరుదు విమాన ఫ్లైట్‌ను మోసగించిన తీరును కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వేడుకగా వెల్లడించారు.

ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు శ్రీ చక్రవర్తుల నరసింహారావుగారు షష్టిపూర్తి ఉత్సవసభకు అధ్యక్షత వహిస్తూ, తమను అధ్యక్షునిగా అభ్యర్థించడంలో తమ డాక్టర్ బిరుదు కారణమేమో అనీ, కాని నిజమైన డాక్టర్‌కు, తమకు సంబంధంలేదనీ అన్నారు.

"ఇటీవల విమానంలో మద్రాసు వస్తూండగా, నాకోసం ఫ్లైట్ కబురంపాడు. తోటి ఫ్లైట్‌కు విమానాన్ని నడిపే బాధ్యతను అప్పగించి, అతడు నావద్దకువచ్చి తన రక్తపోటును గురించి చెప్పాడు. నేను డాక్టర్‌నుకాదని చెప్పినా వినలేదు. విమానం పడిపోతుందేమోనని నా భయం. నేను ఇంజనీరింగ్ డాక్టర్‌నే కాని వైద్యంలో డాక్టర్‌నుకాదు. కాని నాకు తరచు ఇలాంటి అనుభవం కలుగుతూనే ఉంటుంది" అన్నారాయన.

అణ్వస్త్ర రక్షణ కవచం భారత్‌కు అక్కర్లేదు

చవాన్ స్పష్టీకరణ : అణ్వస్త్రాల ఉత్పత్తికికూడా పూనుకోదు : శాంతిస్థాపనే లక్ష్యం

అహమద్ నగర్, అక్టో 26 : శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీ కెనెడి, మృతి ఫలితంగాను, శ్రీ క్రుశ్చేవ్ నిష్క్రమణవల్లను, ప్రపంచశాంతి అవకాశాలు కొద్దిగా దెబ్బతిన్నవని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ గత రాత్రి పురపాలకుల సమ్మానానికి సమాధానమిస్తూ సూచించారు. భారత్‌మాత్రం నిరాయుధీకరణకు, అణ్వస్త్రపరీక్షల నిషేధానికి ప్రయత్నాలు చేస్తూవుండాలని చెప్పారు.

"శ్రీ నెహ్రూ విధానాలను ఇష్టపడకంటి పాశ్చాత్యరాజ్యాలు, రష్యా, బాగా అకళింపు చేసుకున్నవి. ఎందుకంటే ఈ దేశాలు యుద్ధపీభత్సాలను ఎక్కువగా చూశాయి. మనకు ఆ అనుభవం లేదు."

"నిరాయుధీకరణను విమర్శించే వారిలో చాలామంది అధునిక యుద్ధ దుష్ఫలితాలను గుర్తించినట్టు లేదు. వెనుకటి యుద్ధాలలో ఐదు అగ్రరాజ్యాలు కలిసి కలిగివుండిన విధ్వంసకతకన్నా ని మించినశక్తి ఇక్కడ ఉదజనిబాంబుకి వున్నది. ఈ పరిస్థితులలో స్వప్రయోజన దృష్ట్యావే గాక మానవత్వ దృష్ట్యాకూడా శాంతి అవేది చాలా అవసరం."

"చైనా చర్యదృష్ట్యా ఇప్పుడు చాలామంది భారత్‌కూడా అణ్వస్త్ర పోటీలో చేరాలని, లేదా ఇతర దేశాల "అణ్వస్త్ర కవచ రక్షణ"ను పొందాలని కోరుతున్నారు. ఈ రెండూ కూడా మంచివని కాదు. భారత్ ఏ పని చేయబోదు. మనకు సామర్థ్యంవున్నా అణ్వస్త్రాలను నిర్మించం. ప్రపంచ శాంతే మన ధ్యేయం."

"భారత రక్షణ పథక నిర్మాతలు చైనా అణ్వస్త్ర పరీక్షను గమనించే వున్నారు."

"భారతదేశం గనుక అణ్వస్త్ర ఉత్పత్తికి సంబంధించిన పోటీలోపడిపోతే నిబంధ విధానం అంతమైపోతుంది. యుద్ధం వస్తుంది. ప్రపంచం నాశనమౌతుంది" అని శ్రీ చవన్ వివరించారు.

చైనా అణ్వస్త్రపరీక్షచేసి ప్రపంచ విమర్శకు గురియైనదని, భారతదేశం మన్నింపబడుతున్నదని చెప్పారు.

అణ్వస్త్రశక్తికంటే, యుద్ధం రాకుండా చేయడానికి ప్రపంచ ప్రజాభిప్రాయం ఎక్కువ అవరోధం కాగలదని తాము ఆశిస్తున్నట్టు శ్రీ చవన్ పేర్కొన్నారు.

కంబోడియా గ్రామంపై ఇంకో దాడి

వాంపెన్, అక్టోబర్ 26: కంబోడియా సరిహద్దుల్లో అన్‌బాంగ్‌రెప్ అనే గ్రామంపై దక్షిణ వియత్నాం విమానాలు 24 వ తేదీ నాడు ఇంకో దాడిచేసినట్లు కంబోడియా ప్రభుత్వం ప్రకటించింది.

కంబోడియా తూర్పురాష్ట్రం మండోల్‌కిరిలో 'డాక్‌దం' అనేచోటువున్న పైనిన్ చౌకీపై అమెరికా-దక్షిణ వియత్నాంపైన్యాలు సమేతగా విమానదాడులు చేసినట్లుగూడా కంబోడియా ఆరోపించింది.

రెండు శత్రువిమానాలను తాము పడగొట్టినట్లుగూడా కంబోడియా ప్రకటన చెబుతున్నది.

అధికారంకోసం సోవియట్ రష్యాలో పోరాటం ఇంకా అంతంకాలేదు

తూర్పు ఐరోపాలో అభిప్రాయం : చైనాపట్ల మొగ్గుదలకు వైముఖ్యం

బెర్లిన్, అక్టోబర్ 26.

శ్రీ క్రుశ్చేవ్ తొలగింపుతో క్రెమ్లిన్‌లో అధికారంకోసం ప్రారంభమైన పోరాటం ఇంకా ముగింపుకు రాలేదని, ఇప్పుడు అధికారంలోవున్న బ్రెజ్నెవ్-కోసిగిన్-సుస్లోవ్-మికోయాన్-మాలినోవిస్కీ సమిష్టి నాయకత్వాన్ని కొట్టివేసి శ్రీ సుస్లోవ్ పార్టీయంత్రాన్ని, శ్రీ మికోయాన్ ప్రభుత్వయంత్రాంగాన్ని చేపట్టగల సూచనలు కన్పిస్తున్నాయని తూర్పు ఐరోపా రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ క్రుశ్చేవ్‌ను అధికారంలోంచి తొలగించడంతో రష్యా యుగోస్లావియాలమధ్య తిరిగి ఉద్రేకాలు తలఎత్తవచ్చునని, చైనా-రష్యా తగాదా ఏమాత్రం తగ్గినా ఇటువంటి పని జరిగి తీరుతుందని బెర్లిన్‌లోని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

చైనాతో సయోధ్యకోసం రష్యా మొగ్గుదల చూపడం తూర్పు ఐరోపా దేశాలలో చాలా ప్రభుత్వాలకు ఇష్టం వున్నట్లు కన్పించడం లేదు. ఏమైనా ఈ వ్యవహారం నంగతి ఏమిటో డిశంబరువాటికి తేలుతుందనుకుంటున్నారు. బెల్ గ్రేడ్‌పట్ల, రష్యా నైఖరి మారేట్లు గనుక చైనా చేయగల్గితే, అప్పుడు తిరిగి రష్యా, యుగోస్లావియాలమధ్య ఇప్పుడువున్న సంబంధాలు దెబ్బతినవచ్చు నను కుంటున్నారు.

డిశంబరులో యుగోస్లావ్‌పార్టీ కాంగ్రెస్ జరుగుతుంది.

సోవియట్ సర్క్యులరు

ఈలోగా రష్యా నాయకులు తూర్పుఐరోపా కమ్యూనిస్టు పార్టీలకు ఒక సర్క్యులరును పంపించినట్టు తెలియవస్తుంది. చైనా మీద వ్యతిరేక ప్రచారాన్ని తగ్గించవలసిందని, పూర్తిగా ఆపివేయవలసిందని, సిద్ధాంత విషయంలో చైనాతో వీర్పడిన తగాదాను పరిష్కారం చేసుకోడానికి అను కూలమైన వాతావరణ[illegible] చేయడానికి ఇది అవసరమని రష్యా ఈ సర్క్యులర్‌లో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

అయితే చైనాతో సయోధ్యకు రష్యా మొగ్గుచూపుతూ వుండటాన్ని తూర్పు ఐరోపా రాజ్యాలు అంతగా హర్షించడంలేదని, రష్యా మూపుతున్న ఈ మొగ్గుదల వైఖరి వల్ల ఆందోళనను అభివ్యక్తం చేస్తున్నాయని కూడా తెలియవస్తున్నది.

చైనా, రష్యాలమధ్య తగాదా చాలా లోతైన తగాదా అని, అందువల్ల అల్పాలతో ఇదిపోయేది కాదని, ప్రపంచంద్వి ధృవీకరణ న్యాయం వల్లనే పొలుకాకుండా ఎదో ప్రయత్నంచేసి నట్టు బాటు చేసుకోవచ్చుననుకోడానికి, ఈ తగాదా అంత అల్పమైందికాదనిగూడా అంటున్నారు.

రష్యా, చైనా తగాదాలలో ఎటువంటి నర్దుబాటు జరగాలన్నా, రష్యా తన తరువునేగాక, తూర్పు ఐరోపా రాజ్యాల తరవునకూడా చైనాతోఎంతోతగ్గి వ్యవహరించవలసి వుంటుందని అంటున్నారు.

ఈ కారణాలచేత ఇప్పుడు తూర్పు ఐరోపా రాజ్యాలలో ఆందోళన అధికం అవుతున్నది. తమతో సంప్రదించకుండా రష్యా చైనాతో ఎటువంటి ఏర్పాట్లు చేసుకోడన్న వైఖరి ఈ రాజ్యాలలో అధికం అవుతున్నట్లు భావించబడుతున్నది.

పార్టీ అధ్యక్షపదవికి డాంగే రాజీనామా

సంభవమని ఆంధ్ర కమ్యూనిస్టు అతివాదవర్గాల విశ్వాసం : చైనా అణ్వస్త్రపరీక్షకు హర్షం

హైదరాబాదు, అక్టోబరు 25 :

రష్యాలో నాయకత్వం మార్పు చైనా అణ్వస్త్ర రాజ్యంగా అవతరించడం ఫలితంగా ఇక రష్యా త్వరలోనే చైనాకు మరింత సన్నిహిత మవుతుందని ఆంధ్ర అతివాద కమ్యూనిస్టు వర్గాలవారు విశ్వసిస్తున్నారు. పైగా దీని ఫలితంగా మితవాద వర్గ నాయకుడు శ్రీ డాంగే బుధవారంనుంచి తిరిగి రాగానే పార్టీ అధ్యక్ష పదవికి తమ రాజీనామాను సమర్పించగలరని ఆశిస్తున్నారు.

ఈ నాయకత్వం మార్పువల్ల ఇక మితవాదవర్గం బలం సన్నగిల్లి అమసంఖ్య పెరిగి తామే విజయమైన ప్రజా ప్రతినిధులుగా చెలామణీ కాగలమని వారిభావనంగా వున్నది.

క్రుశ్చేవ్ పదవీచ్యుతి మామూలుగా వారికి ఆనందం కలిగించింది. చైనా అణ్వస్త్ర పరీక్షను వారు హర్షిస్తున్నారు. రష్యా ఇక స్టాలినిజంను విడనాడి మామూలు సన్నిహిత మవుతుందని అనుకుంటున్నారు. క్రుశ్చేవ్ పదవీచ్యుతి మితవాదులకు ఆశాభంగం కలిగించింది. వారిప్పుడు డాంగే రాకకై ఎదురు చూస్తున్నారు. భారత కమ్యూనిస్టులకు క్రుశ్చేవ్ నిర్దేశించిన విధానాన్ని రష్యా ఇక కొనసాగిస్తుందని నమ్మకం కలగడంలేదు. డాంగే వర్గంవారు నవంబర్ 17-22 మధ్య గుంటూరులో సమావేశమవుతున్నారు. దీనికి కార్యక్రమం కూడా నిర్ణయించారు. అయితే రష్యాలో సంభవించిన మార్పువలనేరాలను దృష్టిలోనుంచి భవిష్యత్తులో అనుసరించాల్సిన విధానం తాయం చేస్తారు.

ఎల్లప్పుడు తాజాగా,
నిగనిగలాడుతూ,
అందమైన ఎన్నోరకాల
కుటుంబమునకంతా
దీపావళికి
వచ్చిన వస్త్రములు

స్త్రీలకు :
కాంచీపురం ప్రింటెడ్ చీరలు
బిన్నీ జార్జెట్ మరియు మెత్తని శిల్కు చీరలు
నేటి నమూనాల్లో బనారస్ చీరలు
కొత్త వాయిల్ ప్రింటెడ్ చీరలు
చందేరి ప్రింటెడ్ శిల్కు చీరలు
ఇండియన్ మరియు విదేశముల ఉడుపులు

పురుషులకు :
ICI 100% 'టెరిలిన్' సూటింగులు
టెరికాట్
టెరి వూల్

మరియు
ఆంధ్ర
లా శిల్కు మరియు ఇంకా అనేక రకముల సూటింగులు
అనేక రకాల 'రెడీమేడ్' ఉడుపులు
'సింగ్స్' బుష్ షర్ట్స్ మరియు
కొత్త డిజైన్‌లలో స్పోర్ట్స్ షర్ట్స్

అనేక నమూనాలలో
'బూడ్రైక్'
'టెరిలిన్' బెడ్ బిడ్డల ఉడుపులు
ఆలంకరణ వస్త్రములు,
ఇంటికావలసిన బట్టలు
అనేక కొత్త రకాలలో

INDIA SILK HOUSE
192, MOUNT ROAD, MADRAS-2. Phone 86523 & 83647
FURNISHING DEPARTMENT UPSTAIRS. Phone 81299.
ఈ షాపు 1-11-64 తేదీ ఆదివారం కూడా తెరచి వుంటుంది.

ప్రపంచ పరిస్థితిలో మార్పును బట్టి మనరక్షణ పథకాలు

శ్రీ చవాన్ హామీ: ఆవడిలో తయారైన టాంక్ 'విజయాంత్'లో ప్రయోగాత్మక పరీక్ష

అహమ్మద్‌నగర్, అక్టోబరు 25: ఉపదేశంలో తయారు అవుతున్న టాంకుల సమూహాన్ని, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఉన్నత సైనికాధికారుల సమక్షంలో నేటి ఉదయం ఇక్కడ ప్రయోగాత్మకంగా పరీక్షించారు.

మద్రాసుసమీపంలోని ఆవడిదగ్గర తయారు అవుతున్న ఈ యుద్ధరథం టాంకులకు "విజయాంత్" (అంతిమవిజయం అని అర్థం) అని పేరుపెడతారు.

ఈ టాంకు అధిక్యతను నిరూపించడానికి ప్రస్తుతం మన సైన్యానికిగల అన్నిరకాల టాంకులనుకూడా ఈ సందర్భంలో ప్రదర్శించారు.

గతా బలసేనాని జనరల్ జె. ఎన్. చౌధురి కీలకోత్సవానికి వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు ఉన్నత సైనికాధికారులు ప్రదర్శనకు హాజరయ్యారు.

మనరక్షణ సన్నాహాలు; చవాన్ వివరణ

మన రక్షణ సన్నాహాలు ప్రపంచంలో "మారుతున్న రాజకీయ, సైనిక పరిస్థితి"కి అనుగుణంగా ఉండాలని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఇక్కడ సాయుధ సైనికాధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

"గత పదిరోజులలో మనం అతి ముఖ్యమైన సంఘటనలను తిలకించాం. నీటప్రభావం రక్షణవిషయమై మనం చేస్తున్న ఆలోచనపై తప్పనిసరిగా ఉంటుంది" అని ఆయన అన్నారు, చైనా ఇటీవల జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్షకు దృష్టిలో ఉంచుకుని శ్రీ చవాన్ ఈ సూచన చేశారని తెలుస్తూనే ఉంది.

మన రక్షణపథకాలను రూపొందించుకొనటంలో మారుతున్న ప్రపంచ పరిస్థితికాక, మరో రెండు అంశాలనుకూడా పరిగణించవలసి ఉంటుందని రక్షణమంత్రి చెప్పారు.

వీటిలో మొదటది భౌగోళిక పరిస్థితులకు సంబంధించినట్టిదని. మన సైనికులు ఎత్తైన ప్రాంతాలలో, ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ రక్షణ కార్యకలాపాలను నిర్వహించవలసి వస్తున్నదనీ, ఇవి అన్నీ శత్రువుకు అనుకూలమైన పరిస్థితులనీ అయిన వివరించారు. అంతేకాక మన సరిహద్దు సుదీర్ఘమైనదని కూడా అన్నారు. రెండవ అంశం రాజకీయమైనదీ, చైనా-పాకిస్తాన్‌ల మధ్య పొత్తు ఎక్కువకాటంవల్ల ఇది ఉత్పన్నమైనదనీ తెలియ జేశారు.

ఈ అన్ని కారణాలను పురస్కరించుకుని వర్షత సైనిక దళాలను నిర్మాణం చేసుకొనటం సముచితమైన సరఫరాలు, ఆయుధ సంపత్తి సమకూర్చు కొనటం అవసరమైనదని శ్రీ చవాన్ చెప్పారు.

రెండు సంవత్సరాల క్రితం మన ఉత్తర సరిహద్దులో చైనీయుల పెద్దపెట్టున దురాక్రమణ జరపటంతో, రక్షణ పథకాలను రూపొందించుకొనటంలో మన ఆలోచనావద్ధతి మారిందనీ, అంతవరకూ పాకిస్తాన్ మంచి వచ్చే ముప్పుకే మనం అధిక ప్రాముఖ్యం ఇచ్చేవారమని ఆయన వివరించారు.

"ఉత్తర సరిహద్దు రక్షణకు ఈ మాతవ సమస్యలను ఎదుర్కొంటూనే, మరో సరిహద్దు మీదుగా రాగలముప్పును కూడా విస్మరించే వీలులేదు. నేటి భవిష్యత్తులో ఈ సరిహద్దు మీదుగా దురాక్రమణ జరిగే అవకాశం రాజకీయంగా కనిపించకపోయినా, ఎనాటికైనా ఆ ముప్పు నిర్మూలనమ్మనన్న భావంతో మనం రక్షణ పథకాలు రూపొందించు కుంటున్నామని మనని చేస్తున్నారు" అని శ్రీ చవాన్ వివరించారు.

భారత విమాన బలానికి చెందిన హెలికాప్టర్ ఒకటి ఇటీవల లడక్‌లో దున్నరేగుతున్న ఒక సమతల ప్రదేశం మీద ఎగురుతున్న దృశ్యం.

క్రీడారంగం

డి. సి. ఎమ్. ఫుట్‌బాల్‌లో ఆంధ్రాపోలీస్ వైఫల్యం

మహమ్మడన్ స్పోర్టింగ్ కుట్రాఫీ

న్యూఢిల్లీ, అక్టోబరు 25: నేడిక్కడ జరిగిన డి. సి. ఎమ్. ఫుట్‌బాల్ టోర్నమెంటులో కలకత్తా మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టు, ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టును 1-0 గోలుతో ఓడించి ట్రాఫీగెల్చుకున్నది.

ఈ ఉభయజట్లమధ్య యింతకు ముందు ఒకసారి జరిగిన ఫైనల్‌లో చెరిఒక గోలుకొట్టి ఉన్నందున, ఆ పోటీ డ్రా అయింది.

నేటి ఆటలో కలకత్తాజట్టు, అత్యంత ప్రధానమైన ఒకే ఒక గెలుపు గోలును, ఆరు ఈలకు మూడుమిషాలు ముందుగా పెనాల్టీద్వారా సాధించింది. కరీమ్ బాల్‌లో చేసిన అక్రమంమూలంగా యీ పెనాల్టీ విధించబడ్డది.

దేశంలోని ప్రముఖజట్లమధ్య పడిచిన యీ ఆటను దాదాపు అయిదువేలమంది ప్రేక్షకులు చూచారు.

2వ పరుసలో యు. పి. జాతీయ ఫుట్‌బాల్

గౌహతి, అక్టోబర్ 25: నేడిక్కడ జరిగిన జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ మొదటి పరుస పోటీలో ఉత్తరప్రదేశ్, ఒరిస్సాను 3-2 గోలులతో ఓడించింది.

యు. పి. తరపున మేనాలల్ (2) మరో వీర్ ప్రసాద్‌లు, ఒరిస్సాకు బోసలూ గోలులు చేసిపెట్టారు.

మదరాస్ ఫుట్‌బాల్ ఫైనల్లో ఎం. ఇ. జి.

మదరాసు, అక్టోబర్ 23: ఎం. యు. పి. ఫెట్‌బాల్ టూర్నమెంటులో నేడు 'టాఫ్' ద్వారా తేలిన నిర్ణయాన్నిబట్టి బెంగుళూర్ ఎం. ఇ. జి. జట్టు, ఫైనల్‌లో ప్రవేశించింది.

ఈ సాయంత్రం ఎం. ఇ. జి. కి మరో బెంగుళూర్ జట్టు హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు మధ్య జరిగిన పోటీలో రెండు గోలులు వెనుకబడిఉన్న ఎయిర్‌క్రాఫ్ట్ జట్టు, ఆఖరు ఆయిదునిమిషాల్లో వరుసగా రెండు సార్లు గోలుచేసి, ఎం. ఇ. జి. తో సరిమానమైంది. అయితే టాఫ్ తీర్పు ఎం. ఇ. జి. కి అనుకూలంగా వచ్చింది. ఇప్పుడు ఎం. ఇ. జి. కి కోచ్‌ఫ్యాక్టరీకిమధ్య పోటీ జరుగుతుంది.

దులీప్‌సింగ్‌జీ క్రికెట్ ఫైనల్లో కేంద్రమండలం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: దులీప్‌సింగ్‌జి ట్రాఫీ క్రికెట్ టూర్నమెంటులో ఆఖరు మూడవరోజు ఉదయం కేంద్రమండలం, ఉత్తరమండలంపై మొదటి ఇన్నింగ్స్‌లో సాధించిన మూడువరుసల అధిక్యతతో ఫైనల్‌లో ప్రవేశించింది.

కేంద్రమండలం నేడు ఆట ప్రారంభించిన తరువాత కొద్దిసేపటికి 249 పరుగులకు 'అవుటు' అయినారు.

ఆస్ట్రేలియా రెండువికెట్లకు 151: కరాచీ టెస్ట్

కరాచీ, అక్టోబర్ 25: ఇక్కడ జరుగుతున్న క్రికెట్ టెస్టులో ఆస్ట్రేలియా పాకిస్తాన్‌ను 411 పరుగులకు చేసివేసిమ్మట రెండు వికెట్లకు 151 పరుగులుచేసింది.

నిన్న మొదటిరోజు ఆఖరున మూడు వికెట్లకు 284 పరుగులుచేసిన పాకిస్తాన్, యీ నేడు రెండవరోజు ఉదయం 64 పరుగులు నాలుగు వికెట్లు త్వరితగతిగా కోల్పోయింది.

హైదరాబాద్‌నుంచి పాకిస్తాన్‌కు వలస పోయిన అసిఫ్ఇక్బాల్ (41) ఇతరులు అలమ్‌లు (53) చివరకు, అద్భుతంగా బాట్‌చేసి స్కోరును పైకితీసుకొని పోయారు

టోక్యోకు ఒలింక్స్‌నుంచి భారత్ జట్టు ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25: టోక్యో ఒలింపిక్ ఆటలలో పాల్గొన్న భారత కుస్తీ, వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్, జిమ్నాస్టిక్ లూ సాయంత్రం యిక్కడికి తిరిగివచ్చారు.

స్వర్ణ పథకాన్ని గెల్చుకున్న భారత హాకీ జట్టు అక్టోబర్ 29 న యిక్కడికి చేరుకుంటుంది.

పతకాల వివరం: భారత్‌కు 26వ స్థానం

ఒలింపిక్స్ పూర్తిఅయ్యేటప్పటికి వివిధ రాజ్యాలు సంపాదించిన స్వర్ణ (ప్రథమ స్థానానికి), రజత (ద్వితీయ స్థానానికి), కాంస్య (తృతీయ స్థానానికి) పతకములు వివరమిది:

అమెరికా—36-26-28, రష్యా—30-31-35, జపాన్ 16-5-8, జర్మనీ—10 22-18, ఇటలీ 10-10-7, హంగరీ 10-7-5, పోలెండు 7-6-10, ఆస్ట్రేలియా 6-2-10, చెకోస్లావాకియా 5-6-3. బ్రిటన్ 4-12-2, బల్గేరియా 3-5-2, ఫిన్లెండు 3-0-2, న్యూజిలెండ్ 3-0-2, రుమేనియా 2-4 6, హాలండు 2-4-4, టర్కీ 2-3-1, స్వీడన్ 2-2-4, డెన్మార్క్ 2-1-3, యుగోస్లావియా 2-1-2, బెల్జియమ్2-0-1, ఫ్రాన్సు 1-8-6, కెనడా 1-2-1, స్విట్జర్లాండు 1-2-1, ఇథియోపియా 1-0-0, బహామాస్1-0-0, భారత్ 1-0-0, దక్షిణకొరియా 0-2-1, ట్రినిడాడ్ 0-1-2, టునీసియా 0-1-1, క్యూబా 0-1-0, అర్జెంటినా 0-1-0, పాకిస్తాన్ 0-1-0, ఫిలిప్పీన్స్ 0-1-0, పర్షియా 0-0-2, బ్రాజిల్ 0-0-1, ఘనా, ఐర్లెండు, కెన్యా, మెక్సికో, నైజీరియా, ఉరుగ్వేలుకూడా తలా ఒక కాంస్య పతకం సంపాదించినవి.

తక్కిన 53 రాజ్యాలకు ఒక్క పతకమూ రాలేదు.

పతకములబట్టి భారత్‌కు 26 వ స్థానం, పాకిస్తాన్‌కు 32 వ స్థానం లభించినవి:

పాయింట్ల బట్టి రష్యాకు అగ్రస్థానం

అధికార అంచనాగా పాయింట్లు వేయగా వివిధ క్రీడారాజ్యాలు క్రింది పాయింట్లు సంపాదించినవి. పోటీలో ప్రథమస్థానానికి ఏడు పాయింట్లు, రెండవస్థానానికి ఐదు, మూడవస్థానానికి నాలుగు, నాల్గవస్థానానికి మూడు, ఐదవ స్థానానికి రెండు, ఆరవ స్థానానికి ఒక పాయింటు వొప్పున లెక్క కట్టడం జరిగింది.

(1) రష్యా—607
(2) అమెరికా—581
(3) జర్మనీ—325
(4) జపాన్—234

ఇటలీ 185, హంగరీ 175, పోలెండు 151. బ్రిటన్ 136, ఆస్ట్రేలియ 126, చెకోస్లావాకియా 101, ఫ్రాన్సు 97, రుమేనియా 93, పోలెండు70, స్వీడన్ 68,బల్గేరియా 65, ఫిన్లెండు 39, డెన్మార్క్ 38, న్యూజిలెండు 38, టర్కీ 38, కెనడా 37, ఎస్టోనియా 37, యుగోస్లావియా 37, దక్షిణ కొరియా 23, బెల్జియమ్19, పర్షియా 17, అర్జెంటినా 14, ట్రినిడాడ్ 13, జమైకా 12, ఇథియోపియా—10 భారత్—10, ఆస్ట్రియా—9 బ్రాజిల్—8, ఐర్లెండు—8, టునీసియా—8, బహామాస్—7, క్యూబా—7, కెన్యా—7, మెక్సికో—6, నైజీరియా—6. పెరూ—6, సంయుక్త అరబ్ రిపబ్లిక్—5, పాకిస్తాన్—5, సిలోన్—5, ఫిలిప్పీన్స్—5, ఘనా—3, ఉరుగ్వే—3, ఫ్యూర్టోరికో—3, అఫ్ఘనిస్తాన్—2, బెర్ముడా—2, నార్వే—2, తైవాన్—2, చిలీ, పెరూ, వెనిజులా తలా ఒక పాయింటు. తక్కిన వాటికి ఒక్క పాయింటూ రాలేదు.

పాయింట్లుబట్టి భారత్‌కు 30 వ స్థానం, పాకిస్తాన్‌కు 42 వ స్థానం లభించినవి.

అమెరికా నీగ్రో విద్యార్థి హైజంప్ 100 మీటర్లను 9.9 సెకండులో పరుగిడి క్రీడా చరిత్ర సృష్టించాడు.

ఈ ఒలింపిక్స్‌లో పాల్గొన్న ఏకైక ఆంధ్రుడు బి. వి. సత్యనారాయణ, లాంగ్ జంప్‌లో పోటీచేశారు.

ఐ. ఏ. ఎస్; ఐ. పి. ఎస్ శిక్షణ పథకం

హైద్రాబాదు, అక్టోబరు26: యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించే ఐ. ఏ. ఎస్., ఐ. సి. ఎస్. తదితర సర్వీసుల పోటీ పరీక్షలకు హాజరు కావడానికై సన్నద్ధులు కావడంలో నిమ్న జాతులు, నిమ్న తేగలకు చెందిన అర్హులైన సభ్యులకు సహాయపడే నిమిత్తం భారత ప్రభుత్వం వారి కొరకు "ప్రీ ఎగ్జామినేషన్" శిక్షణ పథకాన్ని ప్రారంభించింది.

ఈ పథకం క్రింద బెంగుళూరులోని సెంట్రల్ కాలేజీలో ఒకశిక్షణా కేంద్రం నెలకొల్పబడింది. దీనిలో భారతదేశ మంతటి నుంచీ ఎన్నికచేసిన 75 మంది అభ్యర్థులకు శిక్షణావకాశం ఉంటుంది. ఈ అభ్యర్థులు ఎంపికలో దక్షిణాది రాష్ట్రాలైన మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ, పాండిచ్చేరి, లక్కదీవి, మినికాయ్, అమినిదివి దీవులు, గోవాకుచెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఎన్నికచేయబడిన అభ్యర్థులు, సెంట్రల్ కళాశాల క్యాంపస్‌లో విద్యార్థులుగా బెంగుళూర్లలో నివసించవలసిఉంటుంది. వారికి అన్ని నిర్బంధ విషయాలలోనూ, ఆప్షనల్స్‌లోనూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు శిక్షణనిస్తారు. వారి వసతి, భోజన ఖర్చులను, ట్యూషన్‌ఫీజును భారతప్రభుత్వం భరిస్తుంది.

మరునటి శిక్షణ కోర్సు 1964 నవంబర్ రెండవ వారంలో ప్రారంభమై యు. పి. ఎస్. సి. 1965 పరీక్షలు ప్రారంభమయ్యేవరకు కొనసాగుతుంది. ఈ పరీక్షలకు హాజరుకాదలచిన ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యులైన వెనుకబడిన జాతులు, నిమ్నతెగల అభ్యర్థులు యీ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్‌ను బెంగుళూరులోని సెంట్రల్ కళాశాల నిమ్న జాతులు, నిమ్నతెగల అఖిలభారత సర్వీసుల ప్రీ ఎగ్జామినేషన్ శిక్షణాకేంద్రం ప్రిన్సిపాల్ వద్దనుంచి పొందవచ్చు.

అక్టోబరు 13 వ తేదీ సాయంత్రం రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ న్యూఢిల్లీలో రీడింగు రోడ్డులోని కాళికాపాడిగుడిలో దుర్గాపూజకు పోయి పైపైన పుష్పాలు దర్శించారు.

మదరాసు వార్తలు

రైలుమార్గంలో దుశ్చర్య: వారంలో మూడవది

మదరాసు, అక్టోబర్ 25: రైలుమార్గంలో సీలలను లాగివేసిన మరొక ఉదంతం నేడు తెలియవచ్చింది. ఈ సంఘటన యీ వారంలో మూడవది.

ఈసారి చెంగల్పట్టుకు తొమ్మిదిమైళ్ళ దూరంలో పడాలంవద్ద యీ దుశ్చర్య జరిగింది.

ఉద్యోగవిధిలో గస్తీ తిరుగుతున్న గ్యాంగు కూలీలు సమయానికి యీ సంగతి కనిపెట్టటం వల్ల పెద్ద ప్రమాదం తప్పిపోయింది.

మదరాసునుంచి బయలుదేరిన డాన్‌టుటికోరిన్ ఎక్స్‌ప్రెస్‌ను పడాలం స్టేషన్‌వద్ద నిలిపివేసినట్లు తెలిసింది. ఈ రైలు, పడవ వలసిన మార్గంలో ఒక ఫిష్‌ప్లేటు తొలగించబడ్డట్లు కనిపెట్టిన గ్యాంగు కూలీ ఒకడు యీ సంగతి, పైవారికి నివేదించటం ద్వారా పెద్దరైలు ప్రమాదాన్ని నివారించిన వాడైనాడు.

ఇవి దుండగులను చర్యలుగా అనుమానించబడుతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం యిటీవల శాసనసభలో తెలిపి ఉన్నారు.

ఈ దుశ్చర్యలలో మొదటిది అక్టోబర్ 19 న కోడంబాకం స్టేషన్‌వద్ద, రెండవది ఆ మరునటిరోజున తిన్నమూర్‌వద్ద జరిగి ఉన్నాయి.

కొట్టివేసి ప్రతిచెట్టుకూ రెండుకొత్త మొక్కలు

మదరాసు, అక్టోబరు 25: హార్బరోడ్డు మీద రోడ్డును విస్తరించేస్తున్న సందర్భంలోకొట్టివేయవలసివస్తున్న ప్రతిచెట్టుకూ వీలునుబట్టి, రెండు కొత్త మొక్కలను నాటాలని ఆలోచిస్తున్నట్లు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్. సింగారవేలు తెలియజేశారు.

తూర్పుపాక్ నిర్వాసులు: కలకత్తాకు ప్రయాణం

మదరాసు, అక్టోబర్ 25: నిన్న కోయంబత్తూర్‌నుంచి యిక్కడికి చేరుతున్న తూర్పు పాకిస్తాన్ నిర్వాసులు, రాత్రి కలకత్తా మెయిల్ వాల్టేర్ ప్యాసంజర్లలోను ఈ ఉదయం పావురావెప్స్ పెప్‌లోను బయలుదేరివెళ్లారు. వీరందరూ టికెట్‌లేకుండానే ప్రయాణంచేస్తున్నట్లు తెలుస్తున్నది. కోయంబత్తూర్‌నుంచి గూడా వీరు టికెట్ లేకుండానే వచ్చారు.

'ఆహారకంట్రోళ్లు పోవాలి': రాజాజీ ఉద్ఘాటన

మదరాసు, అక్టోబరు 25: ఆహారధాన్యాల వ్యాపారంపై విధించబడిన కంట్రోళ్లు, తదితర నిర్బంధాల నన్నిటినీ తక్షణం రద్దు చేయాలని శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి నిన్న మైలాపూర్‌వద్ద స్వతంత్రపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

'కుటుంబకార్డుల' పేరుతో రేషనింగును ప్రవేశపెట్టాలని, ప్రభుత్వం యింకా ఆలోచిస్తున్నట్లయితే, అధికారమంచి కాంగ్రెస్ ప్రభుత్వం నిష్క్రమించినట్లు అవుతుందని ఆయన అన్నారు.

ప్రభుత్వయంత్రాంగ పునర్వ్యవస్థీకరణ విధానాలనుగూడా శ్రీ రాజగోపాలాచారి విమర్శించారు.

నగరంలో యింకా 'క్యూ'లు;

మద్రాసు, అక్టోబరు 26: నగరంఅంతటా నేడుగూడా టి. యు. సి. ఎస్. బ్రాంచీలముందు బియ్యంకోసం, పెద్ద జనసమూహం వరుసలుతీర్చి గంటలకొద్దీ నిలబడటం కనిపించింది.

చాలా దుకాణాల్లో పెద్దపెద్ద అక్షరాలతో 'సరుకులేదు' అనే బోర్డులు తగిలించబడి ఉన్నాయి. ట్రిప్లికేన్‌లో 75 వ డివిజన్‌లో యువజన కాంగ్రెస్‌సభ్యులు యింటింటికివెళ్లి వివరాలు సేకరించినమీదట అవేక కుటుంబాలకు గుర్తుకార్డులు యిచ్చారు. నిన్నటినుంచి ప్రతి కార్డుమీద రోజువిడిచి రోజు రెండేసి పీటర్లచొప్పున సప్లయి చేస్తున్నారు.

కొద్దిరోజుల క్రిందటు, అయినవరం ప్రాంతంలో చాలాదుకాణాలకు వచ్చిబియ్యం సప్లయి చేయగా, ఉప్పుడుబియ్యానికి అలవాటుపడిన చాలామంది వచ్చిబియ్యం కొనటానికి ముందుకురాలేదు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, అక్టోబరు 28

హైదరాబాద్ - ఎ
(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం, 6-45 భక్తి రంజని 6-55 సూక్తి ముక్తావళి: పల్లాటి పిరదరి (తమిళ) 7-15 సంకీర్తనం 7-30 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి 7-45 కె. ఎం. జేగ్: తుమ్రీ 8-15 లలితసంగీతం: వి. వసంత 8-30 పేరి సుబ్బారావు: వయొలిన్.

మ. 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-15 బి వెలె 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 జి. ఎం. డొమింగో: వయొలిన్ 2-00 కన్నడ శ్రోతలకు 2-20 బిస్‌సెన్ జోషీ.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 బి వెలె 7-15 బి వెలె 7-30 చిత్ర కదంబం 8-00 (మద్రాస్‌నుండి రిలే) 8-30 కె. ఎం. జేగ్: తుమ్రీ 8-40 జి. ఎం. డొమింగో: వయొలిన్ 9-45 నాటిక (ఉర్దూ) 10-15 జి. ఎం. డొమింగో: వయొలిన్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప
(265.5 మీటర్లు)

విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వెలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

సా 8-00 ఎ వెలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 పేరి సుబ్బారావు వయొలిన్ 12-30 ఎ వెలె 1-30 వాడ్రమ్ బాండ్ 1-40 ఎ వెలె 2-01 వి. ఎస్. లక్ష్మీనారాయణన్.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వెలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వెలె 8-30 టి. బృంద. టి. ముక్త 8-55 ఎ వెలె 9-15 చెట్టికోట్‌గ్గ వార్తలు 9-30 ఎ వెలె 9-45 కేశమని శంకరశాస్త్రి: వీణ 10-30 ఎ వెలె 10-35 ప్రసార సమాప్తి,

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ. 6-30 బుభోదయం 6-45 (హైదరాబాద్‌నుండిరిలే) 7-15 చతురంగం 7-30 ఎమ్. రాధా శ్రీహరి 8-15 (హైదరాబాద్‌నుండి రిలే)

మ. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 గానసుధ.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 (గ్రామస్థుల కార్యక్రమం 7-30 పరస వినోదిని 7-45. హిందీలో కదంబ కార్యక్రమం 8-00 (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఫిల్మ్ సంగీతం 8-45 వాద్యబృందం 9-45 లలిత సంగీతం 10-00 ఎమ్. రాధా శ్రీహరి 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 7-00 తుదిప్పాటల్‌గల్ 7-30 కె. పి. శివానందం, పి. ఆర్. శారద: వీణ 8-00 మధురగీతం.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 (తిరుచ్చినుండి రిలే) 1-50 గీత మంజరి 2-10 ఉన్నత పాఠశాలలకు.

సా. 5-30 వి. దొరస్వామి అయ్యంగార్: వీణ 6-20 గ్రామస్థులకు(తమిళం)7-30 శెయిదివిళక్కం7-45 (తిరుచ్చినుండి రిలే) 8-00 శ్రీరంగం గోపాలరత్నం 9-30 మూకల చినసత్యనారాయణ 9-00 తేవారం 9-30 పదం, జావళి 9-45 సాహిత్యోన్యాసం (తమిళం) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 60.98 మీటర్లు)

ఉ. 6-45 ఎ వెలె 7-15 వాద్య గోష్ఠి 7-30 ఎ వెలె.

(211.3 41.90 మీ.)

మ. 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వెలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వెలె.

(211.3, 60 98 మీ)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వెలె 6-35 ఎ. దొరస్వామి అయ్యంగార్: వీణ 7-15 పిల్లలగానం 7-30 మధురై ఎమ్. పాపసుందరం 7-45 వేటి ఆహార సమస్య: ప్రసంగం 8-00 వృత్తిధర్మం నాటిక 8-30 ఎ వెలె 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసారసమాప్తి.

నాగులతో మంతనాలు

కలకత్తా, అక్టోబర్ 25: అస్సామ్ నాగ ప్రతినిధులతో తిరిగి నవంబర్ 15 నుంచి మందనాలు ప్రారంభంచేయడం మంచిదని నాగాలాండ్ కాబినెట్ సమావేశం సూచించినట్లు విశ్వసనీయంగా తెలియవస్తుంది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 26: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	85/90
2. పచ్చి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	45/50
4. సమపు	160/175
5. కందులు	95/100
6. ఎర్రకందులు (చిన్నవి)	92/96
7. పెసలు	77.50/79
8. మినుములు	61/64.25
9. లంకలు	
10. శనగలు	92/105
11. ఉలవలు	62/64
12. బెల్లము	65/75
13. మిర్చి	180/237
14. చింతపండు	75/95
15. ఉల్లిగడ్డ	37/46
16. గోధుమలు	140/150
17. ఎర్రగోధుమలు	105/110
18. మక్క గోధుమలు	
19. కునుములు	78/80
20. మువ్వలు	110/150
21. ఇలాతి పలుకు: చిన్నది	66/80
22. ఇలాతి పప్పు: పెద్ది	180/182
23. ఆముదాలు	78/82
24. పత్తి గింజలు	40/46
25. మంచినూనె (10కి.గ్రా.)	19.50
26. పెద్ద కందిపప్పు	130.00
27. చిన్న కందిపప్పు	125.00
28. మినపపప్పు:	81.50/84
29. పెసరపప్పు	100.00
30. శనగపప్పు:	102/115
31. పిరికిపప్పు	120/00
32. లంక పప్పు	
33. ధనియాలు	280/318
34. ఇలాతికాయ.	54/79

వెండి మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 26: సమ్మిదాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 249-00
2. వెండి 10 గ్రాములు రు. 2-55

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబరు 26:

వెండి కిలోగ్రాం	రు. 261.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.65

బేడలకు మార్కెట్

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రేడి	రు. 200.00
వేరుశెనగ పిండి	
(72 కిలోగ్రాముల బస్తా)	రు. 30.00
ఆముదం	
(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 200.00
వేరుశెనగ కాయలు	
80 కిలోగ్రాం	
బోల్డు సుపీరియర్	
కోడై పట్టాజి	రు. 83/84
కొబ్బరినూనె	
(16.5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 51.00
ఆరన్	రు. 50.00
రాజా	రు. 50.00

చైనా నేరం: స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 24: చైనా జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్ష "అంతర్జాతీయ సత్ప్రవర్తనకు విరుద్ధమైనదే కాక' రక్షణలేని ప్రజానీకంమీద యుద్ధమని కూడా" విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు ఇక్కడ నమీబియా వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటైన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ పరీక్ష మూలంగా లేచిన రేడియో ధార్మికదూళి అప్పుడే జపాన్, అమెరికా దేశాలకు చేరుకుని, త్వరలో దీనా వ్యాపిస్తుందనీ, అది ప్రపంచమంతటా వ్యాపించగలదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. రేడియో ధార్మిక ధూళి ప్రజల ఆరోగ్యానికి విపరీతమైన హాని కలిగిస్తుందనీ, భావి తరాల వారిమీద కూడా దాని ప్రభావం ఉంటుందనీ తెల్పారు.

"ఈ పరీక్షను ప్రపంచ ప్రజలు ఖండిస్తారనటంలోనూ, అంతర్జాతీయ సమాజం దీనిని వ్యతిరేకించగలదనటంలోనూ ఎట్టి సందేహం లేదని" కూడా ఆయన అన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాడిక నిషేధపు ఒప్పందం కుదరటం అనితి సాధించిన గణనీయమైన విజయాలలో ఒకటని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం సంపూర్ణ నిరాయుధీకరణను సాధించగలదా, ఆ గమ్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పైలురాయివంటిదా అన్నదానిపై ఒప్పందంమీద 108 రాజ్యాలు సంతకాలు చేశాయనీ, "కీలక శక్తులు చైనా అభిప్రాయాన్ని, దీనిని కాదనటం చేయడానికి ఆయన రెచ్చగొట్టారు.

న్యాయరాజ్యసమితిని ఏర్పరచేందుకు ప్రపంచ ప్రజలు నిజంగా ప్రాతినిధ్యం [illegible] సింగ్ అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల విస్తరణ

రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యమండలి విజ్ఞప్తి

శ్రీనగర్, అక్టోబరు 25: దేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు చాలావరకు మంచి భవనాలులేక, డాక్టర్లు లేక నానాఅవస్థలకు లోనవుతున్నాయి. వాటిని బలపరచి విస్తరించడానికి రాష్ట్రప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య మండలి సిఫార్సు చేసింది.

ఈమండలి తాలూకు 12 వ సమావేశం శనివారం నిన్నటితో ముగింపుకువచ్చింది.

మూడవప్రణాళిక అంతం అయ్యేనాటికి ప్రతి ఒక్క అభివృద్ధిబ్లాకుకు ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణవిధంగా కార్యక్రమాన్ని పెట్టుకుని వ్యవహరించాలనికూడా ఈమండలి సూచించింది.

మలేరియానివారణ బృందాలు ఏప్రాంతాలలో పనిచేస్తున్నాయో లేక ఏవిధంగా చేయడానికి ఉపక్రమించబోతున్నాయో ఆప్రాంతాలకు ప్రాధాన్యము ఇవ్వవలసిందిగాకూడా ఈ మండలి రాష్ట్రప్రభుత్వాలను కోరింది.

'యూనిసెఫ్' సమకూరుస్తున్న నపోయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలనికూడా ఈ మండలి రాష్ట్రాలను కోరింది.

దీనిప్రకారం ఆరోగ్య కార్యక్రమాలలో ఉపయోగించే శకటాలను మరమ్మత్తు చేయడానికి కార్యాలాలను ప్రారంభం చేయవలసి వుంటుంది. అంతేగాక జిల్లా ఆస్పత్రులను, లేబొరేటరీలను అభివృద్ధి పరచవలసి వుంటుంది

డాక్టర్లకు నర్సులకు గృహవసతి సౌకర్యాలు కల్పించాలని కోరింది

అన్ని రాష్ట్రాలలోని మెడికల్ కాలేజీలు ఇకనుంచీ ఇతర రాష్ట్రాల విద్యార్థులకుగాను తమ తమ వైద్యకళాశాలలోని స్థానాలలో 10 శాతం స్థానాలు కేటాయించాలని జాతీయ సమైక్యతమ పెంపొందించేందుకు ఇట్టి చర్య అవసరమని ఈ మండలి సూచించింది,

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలతో, ఆరోగ్య కార్యక్రమాలతో జతపరచి రాష్ట్రాలు పథకాలు రూపొందించడం బాగుంటుందని ఈ మండలి [illegible]

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను ప్రచారం చేయడంలో స్థానిక నాయకుల సహకార సహాయాలను పొందడం మంచిదని ఈ మండలి అభిప్రాయ పడుతున్నది

సంజీవరెడ్డి విగ్రహం ప్రతిష్ఠాపన

కృష్ణాజిల్లా సంయుక్త సోషలిస్టుపార్టీ నిరసన

విజయవాడ, అక్టోబరు 25 విజయవాడలో శ్రీ సంజీవరెడ్డి కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన పట్ల కృష్ణాజిల్లా సంయుక్త సోషలిస్టుపార్టీ వారు తమ వ్యతిరేకతను ప్రకటిస్తూ తీర్మానించారు

జాతీయవీరులు, వివాదానికి అవకాశంలేని నాయకులకు స్మారక చిహ్నాలుగా ఇలాంటి విగ్రహం ప్రతిష్ఠాపన జరగాలేకాని శ్రీ సంజీవరెడ్డిలాంటి వివాదాస్పదమైన అనుమానించదగిన నాయకులకు విగ్రహాలు వేయడం తొందరని కూడా వీరు తమ తీర్మానంలో పేర్కొన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు, లేదా జాతీయవాత కిర్మాత కీర్తిశేషులు పింగళి వెంకయ్య, లేక బందరు జెండా వీరుడు శ్రీ తోట వరకయ్యవంటివారి విగ్రహాలు ప్రతిష్ఠించడం సమంజసమనికూడా వీరు అన్నారు.

విజయవాడలో జరిగిన ఈ కమిటీ సమావేశానికి శ్రీ డి. లక్ష్మణరావు అధ్యక్షత వహించారు.

టెక్స్టైల్ కార్మికుల సమ్మె వాయిదా

బొంబాయి, అక్టోబరు 26: బొంబాయిలోని బట్టలమిల్లుల కార్మికులు తాము ఖ్యాళ్ల ప్రారంభం చేద్దామనుకున్న సమ్మెను అక్టోబరు 31 దాకా వాయిదా వేసుకున్నారు.

నిన్న కార్మికుల ప్రతినిధులతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వాయక్ మాట్లాడారు. ఆ తర్వాతనే ఈ వాయిదా నిర్ణయంజరిగింది.

బోనస్‌ను గురించిన తగాదాపై ముఖ్యమంత్రి ఒకపథకం కుదిర్చారు. ఇది తాత్కాలికపు బోనస్సు. ఈ పథకాన్ని మిల్లు యజమానులచేత ఆమోదింపచేయడానికి కార్మికులు ప్రభుత్వానికి రేపు 31 దాకా గడువుఇచ్చారు.

మంత్రి శ్రీ రఘురామయ్య

న్యూఢిల్లీ, అక్టోబరు 26: కేంద్ర పన్నులమంత్రి శ్రీ కె. రఘురామయ్య [illegible] ఈ వెల 30 న ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి హైదరాబాదు వెడతారు. [illegible] కిందరాబాదునుంచి హైదరాబాదు-[illegible] జరులో బయలుదేరి 31 న తేదీ [illegible] విజయవాడ వచ్చి, కారులో [illegible] వెడతారు. 31 న తేదీనుంచి [illegible] గుంటూరులోవుండి ఆ [illegible] రైలులో హైదరాబాదు [illegible] మానంలో ఢిల్లీకి తిరిగి [illegible]

జీవిత భీమాసంస్థ ప్రథమశ్రేణి సిబ్బంది

తాత్కాలిక సహాయంకోసం విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబరు 25: జీవిత భీమా సంస్థ మొదటితరగతి ఉద్యోగం జీతాల స్కేళ్లు చాలా సంవత్సరాలుగా సీమాత్రం పెరుగలేదనీ. ఈ విషయమై తుది నిష్కర్షం కుదిరేలోగా సంస్థ పాలకవర్గం. మొదటి తరగతి ఉద్యోగులందరికీ కనీసం మూడవతరగతి ఉద్యోగులకు గత ఎనిమిది సంవత్సరాలలో మంజూరుచేసిన మేరకైనా. 1962 జనవరి 1 వ తేదీనుంచి తాత్కాలిక సహాయం లభించజెయ్యాలనీ, నిన్న ఇక్కడ జరిగిన జీవిత భీమాసంస్థ దక్షిణమండలం మొదటితరగతి ఉద్యోగుల మహాసభ విజ్ఞప్తి చేసింది.

మహాసభకు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. శ్రీ టి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం ప్రార్థన గీతగానంతో కార్యక్రమం ప్రారంభమైంది.

శ్రీ ఎ. ఎం. శ్రీనివాసన్ సభికులకు, సభాధ్యక్షునకు స్వాగతంచెబుతూ మొదటి తరగతి ఉద్యోగుల సాధక బాధకాలను వివరించారు. జీవిత భీమాసంస్థ ఏర్పాటుఅయిన క్రాత్తలో పాలకవర్గం, సిబ్బందికి బోనస్ చెల్లించరాదని నిర్ణయించిందనీ; కాని ఆ తరువాత, మూడు నాలుగు తరగతుల ఉద్యోగుల అందోళన మూలంగా ఆనిర్ణయాన్ని మార్చుకుని, వారికి సాలుకరి $1\frac{1}{2}$ నెలల జీతం బోనస్‌గా ఇవ్వడానికి అంగీకరించిందనీ, అయితే ఈకొత్త నిర్ణయానికి మొదటితరగతి ఉద్యోగులకు వర్తింపచేయకుండా అన్యాయం చేసిందనీ తెల్పారు. అంతేకాక గత ఎనిమిది సంవత్సరాలలో ఎన్నిసార్లు విన్నవించుకున్నా, పాలకవర్గం, మొదటితరగతి ఉద్యోగుల జీతాల స్కేళ్లు పెంచటంగాని, మిగతా ఉద్యోగులకిస్తున్న ఇంటి అద్దె, మొదలైన భత్యాలు ఇవ్వటంగాని, బోనస్‌కి బదులుగా ఇతరత్రా సహాయం లభించజేయటంగాని జరుగలేదన్నారు. రిజర్వుబ్యాంకు, స్టేట్ బ్యాంక్ వంటి సంస్థల సిబ్బంది జీతాలతో పోల్చిచూస్తే జీవితభీమా సంస్థ మొదటి తరగతి ఉద్యోగుల జీతాలు చాలా తక్కువని కూడా ఆయన అన్నారు.

శ్రీయుతులు కె. ఎస్. రామమూర్తి, పి. ఆర్. శ్రీనివాస్, ఆర్. ఎస్. గోపాల్, పి. ఎం. శివరామన్, ఎస్. గణపతిరామన్, టి. ఎస్. రామనాథన్ కూడా జీవితభీమా సంస్థ పాలకవర్గం, ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శిస్తూ, మొదటి తరగతి ఉద్యోగుల పాధక బాధకాలను వివరించారు.

సభాధ్యక్షుడు శ్రీ బాలసుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ, జీవితభీమాసంస్థ మొదటి తరగతి ఉద్యోగులవాదం న్యాయసమ్మతమైనదనీ, వారు తమ వాదాన్ని పాలకవర్గానికి నచ్చచెప్పేందుకు త్యాగంతో కూడిన సత్యాగ్రహ విధానాన్ని అనుసరించటం అవసరమనీ సూచించారు.

శ్రీ ఎ. సుదర్శనం వందనసమర్పణం చేశారు.

సభకు పూర్వం అల్పాహారం విందు జరిగింది.

ఆర్థిక వ్యవస్థ స్వావలంబన స్థితి

1978-79 లో సమకూరుతుందని అశోకమెహతా

లక్నో, అక్టో 26: దేశంలో ప్రస్తుత పరిస్థితిదృష్ట్యాచూస్తే మన ఆర్థిక వ్యవస్థ స్వావలంబన స్థితి చేరుకోవటం 1978-70 సంవత్సరంలో సాధ్యమనిపిస్తోందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు అశోకమెహతా అన్నారు.



టోక్యో ఒలింపిక్స్‌లో యీ 16 వ, స్త్రీల 100 మీటర్ల బటర్‌ఫ్లయ్‌రీతి ఈత ఫైనల్ ముగిసినప్పుడు నెదర్లాండ్స్‌కు చెందిన పి. కాక్ (మధ్యన) ఎన్. స్నీడర్‌ను (అమెరికా) ఆలింగనం చేసుకుంటున్న దృశ్యం. ఈ ఫైనల్‌లో స్నీడర్ స్వర్ణపతకాన్ని సాధించగా కాక్ ద్వితీయస్థానంలోను, డి. వెరోనా (వెనుకభాగంలో) తృతీయ స్థానంలోను వచ్చారు. వెరోనాకూడా అమెరికన్‌మహిళే.

పోలాండ్ నాయకులతో రష్యన్ నాయకుల మంతనాలు

కృశ్చేవ్ తొలగింపు గురించి వివిధ దేశాలవారికి సంజాయిషీలు

మాస్కో, అక్టోబరు 26: సోవియట్ యూనియన్ నూతన నాయకులు బ్రెజ్నెవ్ కోసిజిన్ 'కొద్ది రోజుల క్రితం' పోలండ్ కమ్యూనిస్టు నాయకుడు గోములాను కలుసుకొన్నట్లు రాత్రి వెల్లడయింది.

ఈ సమావేశం గురించి 'టాస్' వార్తాసంస్థ ఇట్లా తెలుపుతోంది: ఈ సమావేశం ఉభయదేశాల సరిహద్దుసగం బ్రెస్ట్‌లోజిల్లో జరిగింది. పూర్వం శ్రీ క్రుశ్చేవ్ శ్రీ గోములాతో రహస్యమంతనాలు జరుపుతూ వచ్చింది ఇక్కడే, బ్రెజ్నెవ్, కోసిగిన్‌లతోపాటు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి. కేంద్ర కమిటీ సభ్యుడు అయిన యూరీ ఆండ్రొపోవ్ వెళ్ళారు. పోలాండు నాయకుని వెంట ప్రధాని జోసెఫ్ సిరాంకిజ్, పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి జెనాన్‌కివిజ్కో వచ్చారు.

ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలనూ, సహకారాన్ని పెంపొందించుకొనే విషయమై సమరస వాతావరణంలో సంప్రతింపులు జరిగాయి. సకల విషయాలపైనా ఏకాభిప్రాయం గోచరించింది.

కృశ్చేవ్ తొలగింపు గురించి సంజాయిషీ

ఇదిట్లావుండగా కృశ్చేవ్ తొలగింపు గురించి సోవియట్ నాయకులను సంజాయిషీ అడిగేందుకు పాశ్చాత్య కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు పలువురు ఈ వారం మాస్కో వస్తున్నారు.

ఫ్రెంచిపార్టీ ప్రతినిధివర్గం ఒకటి మొన్నటే వచ్చింది. సంప్రతింపులు ప్రారంభమయినాయి, ఈ వారం ఇటలీ, ఆస్ట్రియా, స్విట్జరు బెల్జియన్, డెన్మార్క్ పార్టీలవారు రానున్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు ఎస్. ఎ. డాంగే కూడా వచ్చి కొన్నిరోజులు ఇక్కడ వుండి సంగతి సందర్భాలు తెలిసికొంటారని తెలిసింది. ప్రస్తుతం ఆయన బుడాపెస్టులో ప్రపంచ శాంతియూనియన్ ఫెడరేషన్ సమావేశంలో పాల్గొంటున్నారు.

శ్రీ కృశ్చేవ్ తొలగింపు పాశ్చాత్య కమ్యూనిస్టుపార్టీలలో చాలా వాటికి చాలా విస్మయం, అందోళన కలిగించింది. వీరందరికి నచ్చచెప్పటమనేది సోవియట్ నాయకులకు చాలా భారమైన పనేఅని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇప్పుడు మాస్కోవస్తున్న ప్రతినిధివర్గాలు వచ్చే సంవత్సరం ఏర్పాటు అయిన ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ పట్ల సోవియట్ కొత్త నాయకులఅభిప్రాయాలు ఏమిటోకూడా కనుగొనవలానికి ప్రయత్నించవచ్చు. చైనా రష్యాలమధ్య విభేదాలనుచర్చించటానికే ఆ మహాసభ ఏర్పాటు చేయబడింది. సోవియట్ నాయకులు ఎంతకాదన్నా, ఆ మహాసభ చైనాతో పూర్తి తెగతెంపులకు దారితీయగలదని చాలాదేశాల పార్టీలు భయం వెల్లడించాయి. సోవియట్ కొత్త నాయకులు ఆ మహాసభను జరవ నిచ్చాంచటంలేదనే సూచన ఏమీ లేదు. చైనాపట్ల మునుపటి కోపభావంఇప్పుడు అంతగా కనిపించకపోయినా, శాంతియుత సహజీవనంవంటి ప్రధాన విధానాలలో మార్పేమీ వుండదని కొత్తనాయకులు పదే పదే ప్రకటిస్తూనేవున్నారు. చైనావాల్ చేసిన ప్రధాన విషయాలలో ఇది ఒకటి అని అందరికీ తెలిసిందే.

సుస్లోవ్ ఏమైనట్లు?

ఇదిట్లావుండగా, సోవియట్ విధాన నిర్ణేతలలో ఒకరైన మైఖేల్ సుస్లోవ్‌జాడ వారం రోజులుగా తెలియటంలేదు. పలురకాల ఊహాగానం జరుగుతున్నది. చైనా పార్టీనాయకులతో సంభాషణలకై ఆయన పెకింగ్‌వెళ్ళివుంటారనే దానిని బలపరిచేమాట ఏమీ అధికార వర్గాలనుంచి రాలేదు.

సాంబల్‌పూర్‌లో బాష్పవాయు ప్రయోగం

సాంబల్‌పూర్, అక్టోబర్ 25: రాళ్లు విసరడం వద్దంటులకు దిగిన విద్యార్థులమీతాపై పోలీసులు ఇచ్చట వేడు బాష్పవాయు ప్రయోగం చేశారు.

ఇచ్చటి కాలేజీ చుట్టు నిలబడిన పోలీసు ఏర్పాట్లను దాటి లోపలకు ప్రవేశించడానికి విద్యార్థులు ప్రయత్నించిన సందర్భంలో ఈ ప్రయోగం జరిగింది.

నిన్న జరిగిన సంఘటనలలో 12 మంది పోలీసులు క్షతగాత్రులైనట్లు పట్నాక్లాస్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. కే. కుక్రెజా తెలియజేశారు.

ఇన్నాళ్ల మరో వల్లురు విద్యార్థులను అరెస్టు చేశారు. నిన్నటినుంచి ఇంతవరకు ఇట్లా 16 మంది విద్యార్థులు అరెస్టు చేయబడినట్లు శ్రీ కుక్రెజా పేర్కొన్నారు.

విట్టీ కౌన్సిళ్లు: కేంద్రం యోచన

తంజావూరు, అక్టోబర్ 25: సిబ్బంది కష్టనిష్ఠురాలను గురించి ఆలోచించేందుకు, తీర్చేందుకు 'విట్లీకౌన్సిళ్ల'ను ఏర్పాటు చెయ్యాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ బి. సి. భగవతి నేడు ఇచ్చట తెలియజేశారు.

ఈ వ్యవహారంలో అన్ని కార్మిక సంఘాల సహకారాన్ని ప్రభుత్వం వాంఛిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బెల్ గ్రేడుకు ఇందిరా గాంధి రాక

బెల్ గ్రేడ్, అక్టో 26: అధ్యక్షుడు టిటో ఆహ్వానంపై శ్రీమతి ఇందిరాగాంధి ఒక రోజు ఇక్కడ గడపటానికి నిన్నసాయంత్రం విచ్చేశారు.

శ్రీమతి ఇందిర అధ్యక్షుడు టిటో అతిథిగా వుంటారు. యుగోస్లావ్ పార్లమెంటు సభాపతి ఎడ్వర్డ్ కార్డెల్‌జనీ, సమాచార మంత్రి వింటర్‌పోల్టర్‌నీ కలుసుకొనిమాట్లాడతారు. భారత రాయబారి ఆర్. ఎస్. మణి నేటి సాయంత్రం ఆమెకు విందు చేస్తారు. శ్రీమతి ఇందిర రాజ వ్యక్తిగతమైనదనీ రాజకీయ, అధికారిక సంబంధమైనదనీ ఉభయపక్షాలూ స్పష్టం చేశారు.

చిత్తూరు జిల్లాకు 5 వేల టన్నుల బియ్యం

చిత్తూరు, అక్టోబరు 26: డిశంబరు ఆఖరువరకు చిత్తూరు జిల్లాలో ప్రజలకు పంచిపెట్టే బియ్యము ఉభయగోదావరి, కృష్ణా జిల్లాలనుండి, గుంతకల్లునుండి 5 వేల టన్నుల మేలురకం బియ్యం సరఫరా చేయడమవుతుందని జిల్లా కలెక్టరు శ్రీ టి. లక్ష్మీ రెడ్డి వెల్లడించారు.

గత గురువారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుతం సరఫరా చేయబడుతున్న 200 టన్నుల గోధుమలుకాక మరో 100 టన్నులు గోధుమలు యిచ్చునట్లు నిర్ణయింపబడినదని, 50 టన్నుల మైదాను సప్లయి చేయుటకు సుముదాయ ప్రభుత్వము ఒప్పుకున్నదని కలెక్టరు చెప్పారు.

(స్వ. వి.)

గోర్‌బూత్ సూచన

అహమ్మదాబాదు, అక్టోబరు 24: బక్కరాజ్యసమితి వ్యక్తి హక్కుల విషయంలోనూ, స్వాతంత్ర్యం విషయంలోనూ ఇతోధికమైన శ్రద్ధ చూపాలని మన దేశంలోని బ్రిటిష్ రాయబారి శ్రీ పాల్‌గోర్‌బూతు సూచించారు.

గత 19 ఏళ్లలో జాతీయ స్వాతంత్ర్యంకోసం గొప్ప కృషి జరిగిందనీ, అయితే వ్యక్తి హక్కులు, స్వాతంత్ర్యంకోసం జరుగవలసిన కృషి ఎంతైనా ఉన్నదనీ కూడా ఆయన నేటి సాయంత్రం ఇక్కడ సమితి వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటైన ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

శాంతిరక్షణ కార్యకలాపాలలో భారతీయ సైనికాధికారులు, సిబ్బంది నిర్వహించిన పాత్రకు శ్రీ గర్‌బూతు జోహారు అర్పించారు.

కృష్ణమీనన్ అభిప్రాయం

బొంబాయి, అక్టోబరు 24: ఐక్య రాజ్యసమితి నర్మిల్లగలదన్న ఆశాభావానికి ప్రస్తుతం విబంధ రాజ్యాలే అవకాశం కల్పిస్తున్నాయని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇక్కడ అన్నారు.

రాష్ట్రంలో దంపుడుబియ్యం వ్యాపారం పూర్తిగా నిలుపుదల

ప్రభుత్వ విధానాల ఫలితం: ఖాదీబోర్డు నిస్సహాయస్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 25: ప్రభుత్వ ప్రస్తుత విధానాన్నిబట్టి రాష్ట్రంలో దంపుడుబియ్యం వ్యాపారం పూర్తిగా స్తంభించిపోయింది. దంపుడుబియ్యం తయారీకి అయ్యే అదనపు ఖర్చులతో మిమిత్తంలేకుండా, ఈ బియ్యాన్నికూడా మిల్లుబియ్యం రేట్లకే అమ్మాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందువల్ల ఖాదీబోర్డుకూడా తన దంపుడు బియ్యం వ్యాపారాన్ని నిలిపివేసింది. దంపుడుబియ్యానికి అధికధరలు యిచ్చేపక్షంలో, ఈ బియ్యం పేరుతో దొంగవ్యాపారం జరగవచ్చునని ఆహార, వ్యవసాయశాఖామంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాని దంపుడు బియ్యాన్ని గృహపరిశ్రమగా ప్రభుత్వం గుర్తించింది. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ మండలి అధ్యక్షుడు శ్రీ అనగాని భగవంతరావు రాష్ట్రమహారమంత్రితో నేడు సంప్రతింపులు జరపగలరని కూడా తెలిసింది. దంపుడు బియ్యాన్ని హెచ్చుధరకు అమ్మేందుకు ప్రభుత్వం అంగీకరించనివి పక్షంలో ఇక రాష్ట్రంలో ఈ బియ్యం వ్యాపారం సాగే అవకాశంలేదు.

విజయవాడలో కిలోకు ఒకపైస హెచ్చింపు

విజయవాడలో అక్కుళ్లబియ్యం చిల్లరగా కిలోకు ఒకపైసవంతున పెంచడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇందువల్లనిన్నటి నుంచి ఈ పట్టణంలో కిలోబియ్యం 67 పైసలవంతున అమ్ముతున్నారు. విజయవాడ చిల్లరబియ్యం వర్తకులసంఘం యిటీవల హైదరాబాదుకు రాయబారంవెళ్లిన ఫలితం యిది.

కొత్తబియ్యానికి కొత్తధరలు

కొత్తబియ్యంరకాల ధరలను రాష్ట్రప్రభుత్వం వారంరోజులక్రితం ప్రకటించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కొత్తధాన్యం ధరలను ప్రభుత్వం రెండురోజులక్రితం ప్రకటించింది. అదేమాదిరిగా బియ్యానికికూడా ధరలను త్వరలోనే నిర్ణయిస్తారు.

విజయవాడలో ఆయుర్వేద ఆస్పత్రి స్థాపనావశ్యకత

శ్రీ చక్రవర్తుల నరసింహాచార్యుల షష్టిపూర్తి సభలో డా॥ కె. ఎల్. రావు ఉద్ఘాటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 24: విజయవాడలో ఆయుర్వేద ఆసుపత్రిని కేంద్రప్రభుత్వం నెలకొల్పేటట్లు కృషిచేయవలసిఉన్నదనీ, ఆయుర్వేదంలో పండితులుగల ఈ ప్రాంతంలో ఈ ఆసుపత్రిని నెలకొల్పి, వారిని ప్రజాసేవకు ఎంతగానో ఉపయోగించుకోవచ్చుననీ కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలిపారు.

ఈ పట్టణంలో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు శ్రీ చక్రవర్తుల నరసింహాచార్యులు షష్టిపూర్తి మహోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ డాక్టర్ పై రీతిని అన్నారు.

ఆయుర్వేదంలో గట్టివారు ఆంధ్రలో ఉన్నారు కాని వారికి కేంద్రమంచి తగిన ప్రోత్సాహంలేదనీ, అదేరీతిని ఆంధ్రలోనిపుణులయిన ఇంజనీర్లకుకూడా దేశంలో తగినస్థానం లేకుండా ఉన్నదనీ, ఇది చాలా విచారించవలసిన విషయమనీ శ్రీ రావు అన్నారు.

శ్రీశైలం ప్రాంతంలోను, గోదావరినదీ లోయలోను మూలికలను పెంచే అవకాశంఉన్నదనీ, ఈ మూలికల పెంపకం ద్వారా బెంగాల్ రాష్ట్రం కోట్లాది రూపాయల ఆదాయాన్ని పొందుతున్నదనీ ఆయన అన్నారు.

ఆహ్వానసంఘం తరఫున డాక్టర్ టి. వి. ఎస్. చంపతిరావు స్వాగతంచెప్పి, శ్రీనరసింహాచార్యులకు సన్మానపత్రం సమర్పించారు. ప్రముఖులు పంపిన సందేశాలను శ్రీ ఎం. ఫణిభూషణరావు చదివారు.

ఈ షష్టిపూర్తి ఉత్సవంలోపాటు శ్రీనరసింహాచార్యులు నిర్వహిస్తున్న 'వైద్యకళ' పత్రిక రజతోత్సవంకూడ జరిగింది.

శ్రీ వి. టి. వి. రామానుజస్వామి సభను ప్రారంభిస్తూ, శ్రీ నరసింహాచార్యులు ఇంతవరకు పదిలక్షలమంది రోగులకు చికిత్స చేశారన్నారు.

'వైద్యకళ' రజతోత్సవ సంచికను శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య ఆవిష్కరించారు.

ఆహ్వానసంఘంవారు శ్రీ నరసింహాచార్యులను నూతనవస్త్రాలతో సత్కరించారు.

శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, ఆంధ్ర ఆయుర్వేదబోర్డు అధ్యక్షుడు డాక్టర్ వై. సూర్యనారాయణరావు, కుందేరు సత్యనారాయణ, వేదాంతం శ్రీనివాసాచార్యులు ప్రభృతులు శ్రీ నరసింహాచార్యులు సేవను ఉగ్గడిస్తూ మాట్లాడారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ నరసింహాచార్యులు కృతజ్ఞతతెలియజేస్తూ, ఇకముందు కూడా తమ శక్తికొలదీ సేవచేయగలనని చెప్పారు.

శ్రీ ప్రకాశచంద్ర శతవధి వందనసమర్పణ చేశారు.

జపాను ప్రధాని ఇకేడా రాజీనామా

అనారోగ్యం కారణం: కొత్త ప్రధానికోసం అన్వేషణ

టోక్యో, అక్టోబర్ 25: జపాన్ ప్రధాని శ్రీ హయాతో ఇకేడా తమ ప్రధాని పదవికి రాజీనామా ఇస్తున్నారు. ఆయన యోక్క ఈ నిర్ణయం నేడు ప్రకటించబడింది.

శ్రీ ఇకేడాకు కంఠంలో వ్రణం ఏర్పడింది. దానికివాలాకాలం వైద్యంజరగవలసి వుంటుందని డాక్టర్లు తేల్చారు. ఆ అవంతరం శ్రీఇకేడా ఆస్పత్రిలో వుండే ఈ తమ నిర్ణయాన్ని ప్రకటించారు. ఆయన కొంతకాలంగా వైద్యం చేయించుకుంటున్నారు.

ఇప్పుడు ఇక జపానుకు ప్రధాని కాగలవ్యక్తిని గూర్చి అధికారంలోవున్న లిబరల్ డెమొక్రాటిక్‌పార్టీ ఆలోచిస్తున్నది. ఇందుకు ఇద్దరు నాయకులు కన్పిస్తున్నారు. ఒకరు శ్రీ ఐసాకో సాటో; రెండవవారు ఐకీరోఫుజియామా. ఈ ఇద్దరుకూడా పాశ్చాత్యరాజ్యాల మన్నుకు వచ్చే రాజకీయవేత్తలే.

శ్రీ ఇకేడా 1960 లో జపాను ప్రధాని అయినారు. ఇటీవల ఈయన లిబరల్ డెమొక్రాటిక్‌పార్టీ అధ్యక్షుడుగా ఎన్నిక కావడానికి చాలా తంటాలు పడవలసివచ్చింది. గట్టి పోటీలో ఈయన ఆ పదవికి ఎన్నిక అయినారు.

శ్రీ ఇకేడా హయాములో జపాను ఆర్థికంగా, పారిశ్రామికంగా బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించింది. చైనాతో వ్యాపార సంబంధాలు అధికం చేసుకోబడినాయి. చైనాను గుర్తించడం మాత్రం జరగలేదు. ఆ గుర్తింపుతో మిమిత్తం లేకుండానే ఈ వ్యాపార సంబంధాలు ప్రవర్తిల్లుతూ వచ్చాయి.

ఇప్పుడు తయారుస్థానానికి ఇంకోవ్యక్తిని ఈ పదవులకు ఎన్నుకోవడం తేలికవనికాదు. శ్రీ ఇకేడా తిరిగి ఎన్నికఅయిన దగ్గరనుంచీ ప్రపంచపరిస్థితులు ఎంతగానో మారిపోయాయి. జపానుపై ఆ పరిస్థితుల ప్రభావం పడుతున్నది. కమ్యూనిస్టు చైనా అణ్వస్త్ర రాజ్యంగా ఏర్పడిపోయింది. ఈ పరిస్థితిని తట్టుకుని, సమర్థంగా వ్యవహరించగల వ్యక్తి ఇప్పుడు జపానుకు అవసరం.

శ్రీ ఐసాకోసాటో, శ్రీ ఐకీరోఫుజియామాలు ఇద్దరు చైనావట్ల జపాను విధానాన్ని పునరాలోచన చేయగలమని అంటున్నారు,

ఇప్పుడు శ్రీ ఫుజియామా విదేశాలలో పర్యటిస్తున్నారు. ఇటీవలే రష్యాకు వెళ్లారు. శ్రీ క్రుశ్చేవ్‌ను కలుసుకున్నారు. ఆయన ఇప్పుడు తమ ఈ పర్యటనను అవుచేసుకొని జపానుకు తిరిగి వస్తున్నారు.

ఈ లోగా చైనా పరీక్షచేసిన అణుబాంబు "యురేనియం" బాంబని తేలింది. ఈ బాంబులో చైనా "యురేనియం 235"ను ఉపయోగించిందని అమెరికా గూఢచారులు తెలిపారు. ఇది జపాను లిబరల్ డెమొక్రాట్లకు పెద్దనిభాంతిని కల్గించింది. ఇప్పుడు వీరు ప్రభుత్వాన్ని దేశంయొక్క రక్షణ వ్యవస్థమ గురించి చైనా అణుబాంబు పరీక్షదృష్ట్యా పునరాలోచన చెయ్యాలని కోరుతున్నారు.

ఇప్పుడు చైనా యురేనియంతో అణ్వస్త్రాన్ని నిర్మించగల్గిందంటే, మేలిరకం అణ్వస్త్రాలను నిర్మించగల దక్షతను చాలావరకు సముపార్జించుకోగల్గిందనే అర్థం అని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సంగతి ఇట్లా అని ఒక్కజపానేగాక, అఖిల ఆసియాగూడా గుర్తించడం అవసరం అని వీరు అంటున్నారు.

కావలెను

ఈ క్రిందిఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు సబ్‌ఏజంట్లు కావలెను.

ఊరు	జిల్లా
కార్వేటినగరం	చిత్తూరు
ఆకివీడు	పశ్చిమ గోదావరి
చింతలూరుపేట	గుంటూరు

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

ది పాలకొల్లు కో ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ యిండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, పాలకొల్లు, ప.గో. జిల్లా

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించబడిన పనులు చేయుటకుగాను 5-11-64 తేది సాయంకాలము 5 గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును.

పనుల వివరములు	ఎస్టిమేటు విలువ	కట్టవలసిన టెండరు డిపాజిట్టు
1. లారీలనుండి (ట్రాక్టర్లనుండి చెఱకును కేన్ క్యారియరులో వేయుట.	రు. 20,000/-	రు. 500/-
2. ప్రెస్సుమట్టిని ఫ్యాక్టరీవద్దనుండి తమ సొంత బండ్లలో ఎగుమతిచేసి ఫ్యాక్టరీ కాలాపై లూకము వేయించి ఫ్యాక్టరీ ఆవరణలో సొసైటీవారు నిర్దేశించిన స్థలములో ఎగుమతిచేసి లాటుకట్టుట.	4,000/-	100/-
3. సున్నపురాయిని, బొగ్గును ఫ్యాక్టరీ సున్నపు బట్టీలో వేసి, సున్నమును తయారుచేసి, తయారు అయిన సున్నమును తూచి, ఫ్యాక్టరీలోనున్న సున్నపు ప్లాట్ ఫారముమీదకు చేరవేయుట.	2,500/-	75/-
4. ఫ్యాక్టరీ చుట్టుపట్ల ఫ్యాక్టరీవారు నిర్మలయించిన స్థలమునుండి మట్టిని త్రవ్వి ఫ్యాక్టరీ ఆవరణములోని వల్లపు భూమిని పూడ్చుటకు, లోతుకము, ఎగుమతి దిగుమతులతో సహా.	15,000/-	400/-
5. ఫ్యాక్టరీ రోడ్ల గోతులలో మెటలు, గ్రావిలువేసి బాగు చేసి కన్‌సాలిడేషను చేయుటకు.	1,000/-	25/-
6. ఫ్యాక్టరీలో కొత్త రోడ్లు వేయుటకు, లేబరు కన్సాలి

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి 1964 సం॥ అక్టోబరు 27 మంగళవారం రుం॥ నక్షత్రము సా. 4-24; పునర్వసు వ. 2-5; వర్జ్యం రా. 9-43 ల 11-15 కు.

బ॥ అష్టమి అక్టోబర్ 28 బుధవారం బు॥ అష్టమి వ. 2-38; పుష్యమి వ. 12-59; వర్జ్యం రా. 1-22 ల 2-55 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకువికి
పరాయణత్వం పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ అశ్వయుజ బ॥ సప్తమి
మంగళవారం

విద్యావేత్తల నిర్ణయం

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, విద్యావేత్తలు క్రితంవారం హైదరాబాదులో రెండు రోజులపాటు సమావేశమై, విద్యకు సంబంధించిన వివిధ విషయాలను చర్చించి కొన్ని ముఖ్యమైన సిఫారుసులు చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీప్రకారం వచ్చే జూన్ నుంచీ ఈ సిఫారుసులు అమలులోకి వచ్చినట్లయితే, ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో విద్యా వ్యవస్థలలోగల తేడాలు తొలగి, రాష్ట్రమంతటా ఒకేరకమైన పద్ధతి ఏర్పడటానికి అవకాశమేర్పడుతుంది.

ఇప్పుడు రాష్ట్రంలో మూడు ప్రాంతాలు మూడు విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంక్రింద ఉన్నాయి. ఒక విశ్వవిద్యాలయానికి మరొక విశ్వవిద్యాలయానికి విద్యార్థులకు ప్రవేశమిచ్చే నిబంధనలు వేరువేరుగా ఉంటున్నాయి; అలాగే పాఠ్యప్రణాళికలలోకూడా తేడా ఉంది. ఈతేడా ఒక డిగ్రీ తరగతులకు సంబంధించేగాక, సెకండరీ విద్యాస్థాయిలో మెట్రిక్, హయ్యర్ సెకండరీ, పి.యు.సి. తరగతుల విషయంలోకూడా ఉంది. ఇందువల్ల ఒక ప్రాంతం విద్యార్థులు మధ్యలో ఏ కారణంవల్లనైనా మరో ప్రాంతానికి వెళ్లి చదువు సాగించడానికి వీలు లేకుండా ఉంది. దేశంలోగల వివిధ విశ్వవిద్యాలయాలలో పాఠ్యవిషయాలలో తేడా ఉండవచ్చుగాని ఒకే పాఠ్య విషయం బోధించేటప్పుడు, పాఠ్యప్రణాళికలలో తేడా ఉండనక్కర లేదను కుంటున్నప్పుడు, ఒకే రాష్ట్రానికి చెందిన మూడు విశ్వవిద్యాలయాలలో తేడా ఉండవలసిన అవసరమేమిటో తెలియదు. విద్యా వ్యవస్థలలో రాజకీయ నాయకుల ప్రవేశంవల్లనే రాజకీయాలు ఎక్కువైనాయని, విద్యారంగంలో బహురకాల ప్రమాణాలకుకూడా ఇదే కారణమని పరిపాలకులుసహా సామాన్య పౌరులవరకూ అంతా అంటున్నదే. అటువంటప్పుడు, శాసనసభ్యులకు సాధ్యమైనంత తక్కువ ప్రాతినిధ్యం ఇచ్చి, విద్యారంగాన్ని విద్యావేత్తలకే వదలడం మంచిదగదా!

జొన్నలపంట

న్యూఢిల్లీ, అక్టో 26 భారత వ్యవసాయ పరిశోధన సంస్థ తృణ విభాగంవారు అతి వివరీతమైన పరిస్థితులలో జొన్న, జొవార్, బజ్రా వంటలను తమ వ్యవసాయ క్షేత్రంలో బాగా పండించారు.

జోరున వర్షం పడుతున్న సందర్భంలో వీరు పుష్కలంగా ఈ వంటలను పండించేపద్ధతులను తెలుసుకున్నారు.

ప్రయోజనకరమైన పేరుగుంటూరు, అనంతపురం, వరంగల్ లాంటి పట్టణాల కళాశాలల్లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు నెలకొల్పినట్లయితే, విశ్వవిద్యాలయ కేంద్రాలందు రద్దీ తగ్గడమేగాక, విద్యార్థులకు కూడా దూరాభారం వెళ్లి చదువవలసిన ప్రయాస తప్పుతుంది. సాయంకాలపు తరగతులవల్ల ఇతరత్రా ఉద్యోగాలలో ఉన్నవారు విద్యావంతులవడానికి ఆవిధంగా విద్యాధికులసంఖ్య పెరగడానికి తోడ్పడినట్లవుతుంది.

పోతే ఈ సమావేశం "కళాశాలల్లో ప్రాంతీయ భాషలో విద్యాబోధనకు ప్రాథమికమైన చర్యలు తీసుకోవాలని" చేసిన సిఫారుసు విద్యావ్యవస్థను విద్యార్థులను లేనిపోని చిక్కులపాలుచేసే సిఫారుసు. ప్రాంతీయభాషలో ఉన్న విద్యాబోధనవల్ల విద్యార్థులకు ఉపకారంకన్నా అపకారమే ఎక్కువ వాటిల్లుతోందని, బహుభాషాప్రాంతాలతో కూడిన మన దేశంలో ఉన్నత విద్య విషయంలో ఇటువంటి పద్ధతి ప్రమాదకరమని చాలాకాలంగా విమర్శలు వస్తున్న సంగతి ఎరిగినదే. ప్రముఖ విద్యావేత్తలకు కూడా ఈ నూతన ప్రయోగం ఇష్టంలేదు. ఇప్పటి కేంద్ర విద్యామంత్రికూడా ఉన్నతి విద్య ఇప్పటిలా ప్రపంచ భాషయైన ఆంగ్లభాషలో కొనసాగాలనే వాంఛిస్తున్నారు. ఇటీవల మద్రాసు రాష్ట్రంలో కొన్ని కళాశాలల్లో మాతృభాషలో విద్యాబోధన గరపాలని ప్రయత్నించడం అది విఫలమవడం అనుభవమే. ఇవన్నీ తెలిసిఉండికూడా కళాశాల విద్యను ప్రాంతీయభాషలో గరిపేందుకు ప్రభుత్వం ప్రాథమిక చర్యలు తీసుకోవాలని ఎలా సిఫారుచేశారో అర్థంకాదు. ప్రాంతీయభాషలో అన్ని సబ్జెక్టుల్లోనూ ప్రామాణికమైన పాఠ్యగ్రంథాలు తయారుచేయగలరా, వీటిని బోధించేందుకు తగినంతమంది అధ్యాపకులు లభించగలరా అన్న సంగతి అటుంచి, ప్రాంతీయభాషలో విద్య సభ్యసించిన విద్యార్థుల గతి ఏమిటో కూడా ఆలోచించాలి. మనరాష్ట్రంలో తెలుగులో గణిత సాంకేతికాది శాస్త్రాలను అభ్యసించిన విద్యార్థులు ఈ రాష్ట్రంలో పడిఉండవలసిందేగాని, ఉన్నతవిద్యకు, ఉద్యోగాలకు ఇతర దేశాలకు కాదు సరిగదా, దేశంలో ఇతర రాష్ట్రాలకుపోయే అవకాశం ఏమాత్రం ఉండదు.

ఇక విశ్వవిద్యాలయ పాలక సంఘాలలో ఉపాధ్యాయుల ప్రాతినిధ్యం పెంచడం బాగానే ఉందికాని శాసనసభ్యుల సంఖ్య పెంచవలసిన అవసరమేమిటో తెలియదు. విద్యా వ్యవస్థలలో రాజకీయ నాయకుల ప్రవేశంవల్లనే రాజకీయాలు ఎక్కువైనాయని, విద్యారంగంలో బహురకాల ప్రమాణాలకుకూడా ఇదే కారణమని పరిపాలకులుసహా సామాన్య పౌరులవరకూ అంతా అంటున్నదే. అటువంటప్పుడు, శాసనసభ్యులకు సాధ్యమైనంత తక్కువ ప్రాతినిధ్యం ఇచ్చి, విద్యారంగాన్ని విద్యావేత్తలకే వదలడం మంచిదగదా!

సింహావలోకనం

ఇరుగుపొరుగుతో సంబంధాలు

* శ్రీ ఇంద్ర మల్ హోత్ర *

సర్దార్ స్వరణ్‌సింగ్ విదేశాంగశాఖలో కొత్తగా ప్రవేశించటంతోనే ఒక తెలివైన పని చేశారు. ఎక్కడోఉన్న వాషింగ్టన్‌కో, లండన్‌కో, మాస్కోకో పరుగులు తీయకుండా, భారత దేశానికి పరసనేఉన్న ఇరుగు పొరుగు దేశాలను దర్శించారు. ఈ విషయాన్ని ఇదివరకే అభినందించి ఉండటం జరిగింది. దీని ప్రకంన ఇప్పుడు అవసరం లేదు. విదేశాంగమంత్రి పర్యటనయొక్క ముఖ్యంగా పరిమితమైన స్వభావాన్ని సూచించటానికి మాత్రమే ఈ విషయాన్ని ఇక్కడ ప్రస్తావించవలసి వచ్చింది. ఆ పర్యటనలు, ఆ యా దేశాలతో సత్సంబంధాలను పెంపొందించుకోవటానికి సంకల్పించిన ఒక వ్యూహమేగాని, అందులో పెద్ద రాజకీయ ప్రయోజన మేదీ లేదు. ముఖ్యంగా కొన్ని దేశాలతో భారత సంబంధాలను నానా గందరగోళం చేసిన ఆ సమస్యలతో ను, తగాదాలతోను కుస్తీపట్లు పట్టకుండా సయోధ్య, సద్భావాలను కురిపించటానికి ఆయన ఈ పర్యటనలో ఎంతో ఆతురత ప్రదర్శించారు.

ఒక్క సామరస్యం ఉన్నంతమాత్రం చేత వాటిని గుర్తించవలసిన సమయం ఇప్పుడు వచ్చింది. దీనికోసం మరీ అతిగా పాటుపడితే, ఏదో తమ సంరక్షణ భాగాన్నంతా సహిస్తున్నట్లు ఇతరులు సులభంగా అపార్థం చేసుకోవచ్చు. ఉపేక్ష, నిర్లక్ష్య భావాలకంటె గూడా ఇది మరింత ప్రమాదకరం. ప్రభేదాలకు, శీతలకు దారితీసే కారణాలను పరిహరించటానికి, సమైక్యతకు దోహదం కలిగించే విషయాలను పెంపొందించుకోటానికి మొత్తంమీద అవకాశమైనప్పుడు వారదులు ఏర్పాటు చేయటానికి తీవ్ర చర్చలు, సూటి చర్చలు ఎంతైనా అవసరం. వీటివి ప్రత్యామ్నాయం ఏదీలేదు. ఈ పని ఎంత శీఘ్రంగా జరిగితే భారతదేశానికి, భారత ఇరుగు పొరుగు దేశాలకు అంత శ్రేయస్కరం.

* * *

భారతదేశానికి చాలా ఇరుగు పొరుగు దేశాలు ఉన్నాయి. వీటిలో చైనా, పాకిస్తాన్‌లు ఒక వర్గంగా ఉన్నాయి. భారతదేశం యొక్క ఇతర ఇరుగు పొరుగు దేశాలకు, వీటికీ సంబంధంలేదు. భారత దేశానికి పెకింగ్, రావల్పిండితోగల సమస్యలకు, నేపాల్, బర్మా, సింహాళాలతోగల సమస్యలకు పెద్ద వ్యత్యాసం ఉంది. కాబట్టి ఈ రెండు వర్గాల దేశాలతో గల సంబంధాలను వేరు వేరుగా వ్యవహరించవలసి ఉంది.

ఆ మాటకువస్తే చైనా పాకిస్తాన్‌లను గూడా ఒకే విధంగా పరిగణించరాదని వాదించటానికి అవకాశం లేకపోలేదు. ఒక దానివి మించి ఒకటి మూర్ఖపుది అయితే కావచ్చు. భారతదేశం అంటే ఈ ఉభయ దేశాలు ఒకేవిధంగా బగ్గుమంటాయనీ, ఈ శత్రుత్వం అట్లాగే ఉంటుందనీ విశ్వసించేవారు గూడా ఈ రెంటికీ మధ్య పెద్ద వ్యత్యాసం ఉందంటే కాదనరు. పాకిస్తాన్‌తో మనకు గల వివాదంతో ముఖ్యమైన సమస్య ఒకటి, అతి సన్నిహితంగా పెనవైచుకొని ఉంది. ఆరాబ్ పాకిస్తాన్‌లో హిందూ అల్ప, సంఖ్యాకుల, భారతదేశంలో ముస్లింల అల్ప సంఖ్యాకుల భవిష్యత్తును గురించిన సమస్య అది. చైనాతోగల తగాదాలో అలాంటి చిక్కు లేదు.

ఈ రెండు దేశాలతోను గల వివాదాలలో సమానమైన అంశం ఒకటి ఉంది. ఏదీ అంత శీఘ్రంగాగాగాని, సులభంగాగాని పరిష్కారం అయ్యేటట్లు కనిపించదు.

చైనా ఒక వారం రోజుల క్రిందట చేసిన ఒక ప్రభుత్వ ప్రకటనలో సరిహద్దు వివాదాన్ని పరిష్కరించటంలో సంభావణలకు, తదితర శాంతియుత విధానాలకు మార్గాన్ని సుగమం చేయుటానికి కొంతంబో ప్రతిపాదనలను ఆమోదించేది లేదని స్పష్టం చేసింది. అట్లా తేల్చి చెప్పివేయటంలో చైనా గొప్ప దాష్టీన్ని ప్రదర్శించిందనే చెప్పాలి. ఈ దేశంలోను, కొలంబో రాజ్యాలలోను ఇంకా ఇతర విబంధ దేశాల్లోను, పెకింగ్‌కు హృదయ పరివర్తన కలిగిందనీ, కొలంబో ప్రతిపాదనలను అది ఆమోదించటం ఖాయమనీ, గత రెండేళ్లల్లోను అనేక సార్లు జోస్యం చెప్పుతూ వచ్చిన లాబీ వర్గాలు, గత శుక్రవారంనాడు దురహంకార పూరితమైన పెకింగ్ ప్రకటన వెలువడ్డప్పటినుంచి నోరు మెదపక పోవటం గమనార్హమైన విషయం.

ఇక పాకిస్తాన్ చూస్తే గుక్క తిప్పుకోకుండా విప్పులు గక్కుతున్నది. శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి, ఇటీవల కైరోనుంచి వస్తూ కరాచీలో ఆగినప్పుడు అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, ఆయనతో ఎంతో అప్యాయంగాను, స్నేహ పూర్వకంగాను గోష్ఠి జరిపారు. అయితే అధ్యక్షుడు అయూబ్, తదితరులుచేస్తున్న ఇతర ప్రకటనలు ఈ ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాల పెంపుదలకు ఎంత మాత్రం ప్రోత్సాహకరంగా ఉండటం లేదు.

ఇటీవల భారతీయ దృక్పథం సుదూరంలోఉన్న ప్రపంచ రాజధాని నగరాలనుంచి చుట్టుపట్ల ఉన్న దగ్గర దేశాలవైపు మళ్లింది. ఇది ఒక శుభ సూచకమైన విషయం. మనకు, మన ఇరుగు పొరుగు దేశాలకు మధ్యగల సంబంధాలపై ఈ 17 సంవత్సరాలలోకంటె గత 17 వారాల్లో ఎక్కువ శ్రద్ధ సక్తులు ప్రదర్శించి ఉండటం కొంత సంతృప్తి కలిగించింది. ఇది శ్రీమతి సిరిమావో బండార నాయకె ఢిల్లీకి రాక పూర్వం వ్రాసిన వ్యాసం. సం.

శాస్త్రి— అయూబ్ చర్చలు అని సాగినంత వరకు సవాలు కరంగానే ఉన్నాయి. అయితే అహ్లాదకరమైన నందిగ్ధమైన మామూలు ఘట్టం దాటి ముందుకు పోలేదు. ఈ చర్చల్లో కాశ్మీర్ సమస్య ప్రస్తావన గూడా రాలేదు. ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తంగా ఉన్నప్రస్తుత పాకిస్తాన్ వాతావరణంలో కాశ్మీర్‌లాంటి తీవ్రసమస్యను చర్చించటానికి అది సమయం కాదు..

ఈ ఉభయ దేశాల మధ్య సంప్రదింపుల ద్వారా ఒక పరిష్కారానికి పావకాశం ఉన్నదీ లేదీ శ్రీ శాస్త్రి— అధ్యక్షుడు అయూబ్ సమగ్రమైన చర్చలు పాగించగలగటానికి ఇంకా కొన్ని మాసాలు పడుతుంది.

ఇంకో వర్గం ఇరుగు దేశాల్లో అధ్యక్షుడు పశాత్తు భారత దేశానికి, అష్టనిస్తాన్‌కు మధ్య ఏ విధమైన సమస్యా లేదు. మనకు వేపాల్‌కు సుద్ధ గూడా ఇప్పుడు ఏ విధమైన వివాదాలు లేవు. ఇది నిజంగా సంతోషకరమైన విషయం. ఈ హిమాలయరాజ్యంలో చైనా విధ్వంసక కార్యకలాపాలు ఇటీవల పెరిగేగాన్నిబట్టి భారతదేశం ఆందోళన చెందవలసి వస్తున్నది. అయితే ఈ విషయం నేపాల్ రాజు శ్రీ మహేంద్రకు అందరికంటే బాగా తెలుసు. ఆయన తన దేశీ పర్యటనసమంతిరిగి వచ్చేటప్పుడు, శ్రీ శాస్త్రి తో చర్చలు జరపటం కోసం కొద్ది రోజులు ఢిల్లీలో ఆగవచ్చు.

ఇక బర్మాతో మన సమస్యలను గురించి త్రివంగాను, సత్వరంగాను పరిశీలించవలసి అవసరం కనిపిస్తున్నది. కాని ఈ పని జరగటానికి కొంత కాలం పడుతుంది. బర్మా విదేశాంగమంత్రి భారత పర్యటనకు తేదీ నిర్ణయం ఇంకా జరగ వలసి ఉంది. ఈ పర్యటన తరువాతనే శ్రీ శాస్త్రి జనరల్ నేవిన్‌ల సమావేశాన్ని ఏర్పాటు చేయటం సాధ్యం అవుతుంది. కైరో సభలో జనరల్ నేవిన్ చేసిన ప్రసంగం ఈ దేశంలో ఆయన ప్రతిష్ఠను ఇనుమడింప జేసింది.

మనం ఏమైనా చేయగలిగితే వెంటనే ఒక్క సింహళంతోనే చేయటం సాధ్యం అవుతుంది. శ్రీమతి బండారనాయకే వచ్చారు. ఆమెతో కూడా ఉన్నతిస్థాయి ప్రతినిధి వర్గం ఒకటి వచ్చింది. ప్రతినిధి వర్గంలో ఒకప్పుడు సింహళ ప్రధానిగా ఉండి ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న శ్రీ డడ్లీ సేనానాయకే గూడా ఉన్నారు. ఇప్పుడు సింహళ భారతీయుల సమస్యను సహృదయంతో పరిష్కారం చేసుకోకుండా ఉండటానికి కారణం కనిపించదు.. ఈ ఉభయదేశాల మధ్య ఏ మాత్రం రహస్యాలు ఉన్నా అందుకు ఈ సమస్యే కారణం. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవాలని ఉభయ దేశాలు ఆత్రంగా ఉన్నాయి. ఈ రెండు దేశాలు మైత్రితో మెలగ వలసిన పరిస్థితిగూడా ఉంది. భారత దేశం పెద్దది. సింహళం చిన్నది. కావచ్చు. అయినా ఈ రెండు దేశాల మధ్య ఏ ఇతర విషయాలలోను పెద్ద విగా చెప్పుకోతగినంతగా తగాదాలే మీ లేవు. చరిత్రవల్లనే గాక సంస్కృతివల్ల, భౌగోళికమైన సంబంధాలవల్ల ఈ రెండు దేశాలకు మధ్య ఉన్న అనుబంధాలు అల్పమైనవి కావు. భారతదేశం, సింహళ దేశాల మధ్య సంబంధాలు ఎంత మాత్రం చెడిపోకుండా అట్లా నిలబడి ఉన్నాయంటే అందుకు ఈ భౌగోళిక చారిత్రక సాంస్కృతిక అనుబంధాలే ప్రధాన కారణమని చెప్పవలసి ఉంటుంది. ఇట్లా అని ఉదాసీన్యం వహించటం పనికి రాదు. అందుకోసం ఈ మాట అనటం లేదు. ఈ రెండు దేశాల మధ్య సంబంధాలను చెయి దాటిపోకుండా చూసుకోవలసి ఉన్న ప్రధానమైన అవసరాన్ని నొక్కి చెప్పటం కోసమే ఈ విషయం ఇక్కడ ప్రదర్శించ బడింది.

ఇంత వరకు సింహళ భారతీయుల సమస్య ఉద్రేకాలకు తావులం అవుతూ వచ్చింది. ముఖ్యంగా సింహళంలో ఈ ఉద్రేకాలు ఆవేశాలు అధికం అవుతూ వచ్చాయి. పైగా ఈ సమస్య అనేకమైన న్యాయసూత్రాల చేత జటిలమవుతూకూడా వచ్చింది. పది సంవత్సరాల క్రింద ఈ వ్యవహారం ఒక దశ దాకా వచ్చి ఆగి పోయింది. తిరిగి అక్కడినుంచే ఈ చర్చలకు మొదలు పెడదామంటే కుదరదే. అందువల్ల ప్రయోజనం ఉండదు. భారత దేశం ధైర్యంతో ఉదారమైన వైఖరిని అవలంబించి వ్యవహరించినప్పుడే ఈ సమస్య పరిష్కారం కావటానికి మార్గం ఏర్పడుతుంది.

సింహళంలో జనాభా అంతా కలిపితే ఒక్క సంవత్సరంలో మన దేశంలో జనాభా పెరుగుదల చూసినంత గూడా ఉండదు. అక్కడ ఉన్న నూరు లక్షల మంది సింహళీయుల్లోనుంచి పది లక్షలమంది భారత జాతికి చెందినవారే ఉన్నారంటే అది తేలికగా కొట్టివేయవలసిన విషయం కాదు.. వారిని భరించటం అంటే సింహళానికి భారమైన పనే. అయితే భారత దేశం జనాభా సముద్రంలాంటిది. అందులో ఈ సింహళ — భారత జనాభా ఒక నీటి బొట్టుతో సమానం. అందువల్ల శ్రీమతి బండారనాయకేకు కాగితం, కలం ఇచ్చి "అమ్మా! మీ దేశం నుంచి ఎంతమంది భారతీయులకు తీసుకు పెమ్మంటూరో కాగితం మీద వ్రాయండి. ఆ ప్రకారం చేస్తాము అని అడగ వచ్చు. తప్పు లేదు. ఎందుకు అడగకూడదు కారణం కనిపించదు.

సింహళంలో ఉన్న భారతీయుల సందరినీ ఎంచుకుపొమ్మని అక్కడి వారు గూడా అనరు. అట్లా అంటారనుకోవటం అచింత్యమైన విషయం. ఇతర కారణాల సంగతి ఎట్లా ఉన్నా సింహళముయొక్క ఆర్థిక పరిస్థితే అట్లా అనేనీయదు. ఇంతవరకు ఈ తరలించుకుపోవలసినదిగా సింహళం మదింపు చేసిన గరిష్ఠపు లెక్క ఏడు లక్షలకుమించి ఎప్పుడూ పోలేదు. ఈ సంఖ్య ఈ జనవరి నుంచి తూర్పు పాకిస్తాన్‌నుంచి భారత దేశానికి తరలివచ్చిన కాందిశీకుల సంఖ్య కంటె తక్కువ అయిఉంది. ఈ సంఖ్య విషయంలో భారతదేశం ఉదారంగా వ్యవహరిస్తే సింహళంగా ఉదారంగా వ్యవహరించవలసిన పరిస్థితిలో పడక తప్పదు. అప్పుడు అక్కడి భారతీయులను ఇక్కడికి తరలించుకు వచ్చే వ్యవధి ఏర్పాట్లు మనకు కొంత అనుకూలంగా ఉండేటట్లుగా ఆ దేశం అంగీకరించవచ్చు. అంతేగాక సింహళంలో మిగిలిపోయే వారికి వెంటనే పూర్తి పౌరసత్వాన్ని ప్రసాదించటానికి కూడా ఆమోదించవచ్చు. సింహళంనుంచి తిరిగివచ్చేవారు తాము సంపాదించుకున్న మొత్తాలను వెంటబెట్టుకు రావటానికి ఎప్పుడూ ఆ దేశం అభ్యంతరం చెప్పలేదు. ఈ వచ్చిన వారికి పునరావాస సౌకర్యాలు కల్పించటానికి వీలుగా భారత దేశము, అటు సింహళము కలిసి సమష్టిగా ఒక పునరావాస నిధిని అంతర్జాతీయ ప్రాతిపదికపై ఏర్పాటు చేస్తే రాజ్యాలు గూడా ఇందుకు తోడ్పడటానికి ముందుకు రావచ్చు. అప్పుడు ఈ పునరావాస భారాన్ని భారత దేశం దీక్కటే పూర్తిగా భరించవలసిన అవసరం ఉండదు.

* * *

ఇదంతా ఇట్లా జరిగితే బాగానే ఉంటుంది కాని కొందరు ఇందుకు రెండు రకాల అభ్యంతరాలను ప్రదర్శిస్తున్నారు. (1) ఇప్పుడు ఈ భారతీయుల విషయంలో సింహళానికి ఏవో రాయితీ లిస్తాం. అప్పుడు ఇట్లాగే ఎక్కువ మంది భారతీయులు నివసిస్తున్న ఇతర దేశాలు గూడా ఇటువంటి రాయితీలే కావాలని కోరితే ఏం చేస్తాం? అంటున్నారు కొందరు. 'పిరి ఈ భయం కొంచెం అతిశయోక్తితో కూడి ఉంది. బర్మాలో భారతీయులు ఉన్నారంటే వారిని అక్కడి నుంచి ఆ దేశం ప్రభుత్వం నెమ్మదిగా గెంటివేస్తాంది. పోతే మలేషియా ఆ దేశం అక్కడి భారతీయులను పెద్ద ఎత్తున గెంటివేస్తుందనటానికి మనస్సు పోయినంతవరకు ఆస్కారం కనిపించదు. అక్కడ మలేలు, చైనీయులు ఉన్నారు. వారి మధ్య పడికట్టుగా భారతీయులు అవసరమవుతున్నారు. వారిని మలేషియా ఏమి చేయటానికీలేదు. తూర్పు ఆఫ్రికా ఉందంటే బర్మాలో ఏమి జరుగుతోందో ఈ ఆఫ్రికాలో గూడా అదే జరిగేట్లు కనిపిస్తాంది.

(2) రెండవ అభ్యంతరం అనుమానమే కాని దీక కారణమని చెప్పటానికిలేదు. సింహళంలో తమిళులైన భారతీయులు అధికంగా ఉన్నారు. వారిలో తనకు వీలైనంత మందిని అంగీకార యోగ్యమైనంతమందిని సింహళం అట్టే పెట్టుకొని వారికి పూర్తి పౌరసత్వాన్ని ఇవ్వవలసి ఉన్న సక్షణలో ఆదేశంలో ఉద్రేకాలు పెరిగి, అక్కడి ప్రభుత్వానికి, అక్కడ మిగిలిఉండే భారతీయులకు అటువంటి పౌరసత్వాన్ని ప్రసాదించటం కష్టమయ్యే పరిస్థితి ఏర్పడవచ్చునని కొందరంటున్నారు.

ఇది దాట అవశ్యమైన కష్టమేగాకుండా ఇప్పుడు కుదిరే కొత్త ఏర్పాట్లకు సింహళ ప్రధానేగాక, సింహళ ప్రతిపక్ష నాయకులు గూడా అంగీకరిస్తే, ఈ కష్టం అసలు ఉద్భవించనే ఉద్భవించదు. అంతేగాక ఈ కుదిరే ఒప్పందాన్ని పూర్తిగా అమలు జరిపితేనే సరి. లేకపోతే అసలు లేదు అన్న షరతును పెట్టుకున్న పరిపోతుంది. కార్యసాధనకు దీక్ష అని ఉండకతేగాని మార్గం అంటూ ఉండకపోతే. ఎక్కడ విజాయితీ, సద్భావాలు ఉన్నాయో అక్కడ మార్గం సుస్పష్టమై, విశదమై గోచరించనే గోచరిస్తుంది.

—స్టేట్‌మన్ సౌజన్యంతో

దక్షిణ వియత్నామ్‌కు మళ్లీ పౌరపరిపాలన

రాజ్యాధిపతిగా, సూ, ప్రధానిగా హువాంగ్ నియామకం

సైగాన్, అక్టోబరు 25: దక్షిణ వియత్నామ్‌కి తిరిగి పౌరపరిపాలన లభించింది. వృద్ధ రాజనీతివేత్త ఫాన్ ఖాన్‌సూ రాజ్యాధిపతిగా ఏకగ్రీవంగా ఎంచుకోబడినారు. ఆయన శ్రీ త్రాన్ వాన్ హువాంగ్‌ని ప్రధానిగా నియమించారు.

గో దిన్ జెమ్ హత్యలు జరిగిన అంతమైన అనంతరం పౌరపరిపాలన ఏర్పడటం ఇదే మొదటిసారి.

దక్షిణవియత్నామ్ జాతీయమండలి సమావేశంలో రాజ్యాధిపతిని ఎంచుకొనటం జరిగింది. మతాధిపతులు ఇతర వర్గాలవారూ సైన్యానికి చెందినవారెవరూ ఆ పదవిని వహించరాదని పట్టుబట్టినమీదట శ్రీసూ పేరు ఆమోదించబడింది.

మొదట జెం ప్రభుత్వంపై తిరుగుబాటు నిర్వహించిన మేజర్ జనరల్ దువాంగ్ వాన్ మిన్ రాజ్యాధిపతి అవుతారని అనుకొన్నారు.

ఈ కొత్త ఏర్పాటుకు సర్వసేనానిగావుండే జనరల్ ఖాన్ పరిస్థితి చాలా బలపడిందనీ, జనరల్ మిన్‌తో ఆయనకు స్పర్ధ తొలగిపోయిందనీ పరిశీలకులంభావం జాతీయ రక్షణ మండలి లన్నిటిలో జనరల్ ఖాన్‌కు స్థానం వుంటుంది.

అమెరికా గూఢచారి విమానాలు పాక్ దుష్ప్రచారం ఖండన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: చైనాపై గూఢచారి చర్యలు సాగించేందుకు లడక్‌లో అమెరికా యు—2 విమానాలు ఉపయోగించబడుతున్నవని పాకిస్తాన్ పత్రికలు ప్రకటించిన వార్తలు అసత్యమని విదేశాంగశాఖ ప్రతినిధి ఖండించారు. సింకియాంగ్‌పై అమెరికా యు—2 విమానాలు విహరించి చైనా అణ్వాస్త్రం ప్రేల్పు గురించి ముందుగా తెలుసుకొన్నవని పాక్ పత్రికలు ప్రచారం చేసినవి.

గమనిక

26 వ తేదీ ఆంధ్రపత్రిక ప్రధాన శీర్షిక క్రింద ప్రచురించిన వార్తలో "పెనెట్‌లో శాసనసభ్యుల ప్రాతినిధ్యం 50% పెంచాలన్న సిఫార్సు చాలా బాగుంది" అని ముఖ్యమంత్రి అన్నట్లుగా పొరపాటున పడింది. "పెనెట్‌లో ఉపాధ్యాయుల ప్రాతినిధ్యం 50% పెంచడం చాలా బాగుంది" అని ముఖ్యమంత్రి అన్నట్లు పాఠకులు గమనించాలని ప్రార్థన. —సం॥]

వ్యవసాయ పరపతి సహకార సంఘాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: వ్యవసాయ పరపతి సహకార సంఘాలను సర్వే చేసి, డిఫంక్ట్ అయిన వాటిని రద్దు చేయడానికి, స్తోమతు ఎక్కువగా ఉన్నవాటిని విలీనం చేయడానికి దేశవ్యాప్తంగా కృషి ప్రారంభమైంది.

సర్వే ఈ సంవత్సరాంతానికి పూర్తి అవుతుంది. వచ్చే సంవత్సరాంతానికి, ఇతర పనులు పూర్తి అవుతవి. 1966 జూన్‌కు ఆశయాలు నెరవేరిన వ్యవస్థ రూపొందగలదని ఆశిస్తున్నారు.

దినపలం

27-10-1964 మంగళవారం తుల:

[శక సం॥ 1886 కార్తికమాసం 5]

మేషం:

(అశ్వి, భర, కృ 1 పా)

ఈ దినం ఉదయం సామాన్యంగా ఉన్నా మధ్యాహ్నంనుంచి అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో విజయాన్ని సాధించగలరు. బంధువులకు సహకారంలో తోడ్పడగలరు అశ్విని నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృషభం:

(కృ 2,3,4 పా, రోహి, మృ 1, 2పా)

ఈ దినం వృత్తి వ్యాపారాలు మామూలుగా జరిగిపోతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. విద్యానగరంలో మీ కృషి రాణించడానికి అవకాశం ఉంది. రోహిణి నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటె బాగా ఉంటుంది.

మిథునం:

(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3పా)

ఈ దినం నిన్నటికంటే బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రతిపక్షులు బలహీనపడే సంఘటనలు జరుగుతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

కర్కాటకం:

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

ఈ దినం మధ్యాహ్నం తరువాత వ్యాపారం ప్రోత్సాహకరంగా ఉంటుంది. వృత్తిలో కొంతమంది స్నేహితులు మొగమాటం వలన శ్రమ పెరుగుతుంది. ఆలోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. ఆశ్లేష నక్షత్ర జాతకులకు చాలా బాగుంటుంది.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ దినం అన్ని వ్యవహారాల్లో జాగ్రత్తగా ఉండడం అవసరం. సహనముతో కూడిన వ్యవహారాల్లో సుఖం రావచ్చును. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. మఘ నక్షత్ర జాతకులకు చెడ్డగా ఉంటుంది.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

గడచిన రెండు మూడు రోజులకంటే ఈ దినం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా జరిగి పోతాయి. పుణ్య కార్యాలు చేస్తారు. ఉత్తరా నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

(చిత్త 3,4పా, స్వాతి, విశా 1,2,3పా)

ఈ దినం వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన సంఘటనలం జరుగుతాయి. అధికారుల వలన జరుగవలసిన పనులు సులువుగా నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాల్లో ఉన్న భేదాభిప్రాయాలు తొలగి పోతాయి. విశాఖ నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

వృశ్చికం:

(విశా 4 పా, అనూ, జ్యే)

ఈ దినం ఉదయం కొన్ని వ్యవహారాల్లో చికాకులు రావచ్చును. తరువాత అన్ని విధాల అనుకూలంగా ఉంటుంది. వృత్తి ఉద్యోగాల్లో ప్రయోజనం గల పరిచయాలు లభిస్తాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. జేష్ఠా నక్షత్ర జాతకులకు చాలా బాగుంటుంది.

ధనుస్సు:

(మూల, పూ షా, ఉషా 1 పా)

ఇంత వరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్తడం వలన మీ కార్యక్రమా

'పంటల పద్ధతిని క్రమబద్ధం చేయాలి'

రాష్ట్ర ముఖ్యమంత్రులకు శ్రీశాస్త్రి సూచన: గ్రామస్థాయిలో ఎక్కువ కార్యకర్తలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25: వ్యవసాయోత్పత్తిని పెంపొందించటానికి, ధాన్యం పసూళ్ళకు, ధాన్యసేకరణకు కొన్నిచర్యలు సూచిస్తూ ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

బ్లాకులో గ్రామస్థాయిలో పనిచేసే కార్యకర్తల సంఖ్యను హెచ్చించాలనిగూడా ప్రధాన మంత్రి సూచించారు. ఒక్క కార్యకర్త, పది గ్రామాలకు నిభాయించటం సాధ్యంకావేదని, అయితే యీ కార్యకర్తల సంఖ్యను హెచ్చించే బదులు, అజమాయిషీ సిబ్బంది సంఖ్యను పెంచటం జరుగుతున్నదని ప్రధాన మంత్రి పేర్కొన్నట్లు కనిపిస్తుంది. ముఖ్యంగా సాంద్ర వ్యవసాయ పథకం అమల్లో ఉన్న జిల్లాల్లో ఉన్నతాధికార సిబ్బంది అధికంగా ఉన్నారని దీని ఫలితంగా ఒకబ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు చెప్పినట్లు తనపై పర్యవేక్షణ చేయటానికి ఎవ్వరూ ఎవరో ఒక ఉన్నతాధికారి రావటం తటస్థిస్తున్నందువల్ల నిత్యమూ టీ కోసం నీటిని మరగపెట్టవలసి వస్తున్నదని శ్రీలాల్ బహదూర్, తమలేఖలో పేర్కొన్నట్లు తెలిసింది.

రంగంలో దిగి పనిచేస్తున్న కార్యకర్తల సూచనలను అమలుజరిపే పక్షంలో ప్రయోజనం ఉండగలదని గూడా ఆయన సూచించారు

అధికారోత్పత్తికి శ్రీ శాస్త్రి చేసిన, సూచనలు యీ క్రింది విధంగా ఉన్నాయి. వివిధ స్థాయిలోను, వేరువేరు స్థాయిల క్రింద ఉన్న ప్రాంతాన్ని ఒక పథకం ప్రకారం వ్యవస్థీకరించాలి. తదనంతర సన్నయిలను నిర్ధారించేటట్లు వివిధ రకాల పంటలక్రింద వంతంతవిస్తీర్ణాన్ని కేటాయించవలసి ఉండేదీ లెక్కలు తయారుచేయాలి. కాబట్టి ధరల ఆధారంగాన్ని క్రమబద్ధం చేయటంద్వారా, అలాంటి ప్రాంతాలు, వివిధరకాల ఆహార ధాన్యాల సైరుక్రింద వచ్చేటట్లు కృషి జరగాలి.

ఈ పద్ధతిలో వ్యవసాయదారులు, తయారుగా లభ్యమాన్ని అందించగల పెరకును ఎక్కువగా పండించటానికి పూనుకోవచ్చు. బీహార్‌లో కష్టపడి గోధుమను పండించేబదులు పశ్చిమబంగాల్లోనో మణుగురు రు. 16 చొప్పున గోధుమలు కొనుక్కోటానికి అతడు తయారుగా ఉంటాడు.

ప్రయోజనకరంగా ఉండేట్లు వాటి నిర్మాణానికి పూనుకోవాలి.

సకాలంలో ధాన్యసేకరణ

ధాన్యసేకరణపై ముఖ్యమైన సూచనలిస్తూ, వ్యవసాయదారులకి వ్యాయమైన ధర చెల్లించటం ప్రధానాంశంగా ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ధరను గురించి ముందుగా ఒక నిర్ణయానికి రావటంగూడా అంతే ముఖ్యమైన విషయమన్నారు. ఖరీఫ్ పంటకు ధరల ప్రకటన అగస్టు 15 దాటరాదని, రబీపంటకు యింకా ముందుగా వుండాలని గూడా శ్రీశాస్త్రి సూచించారు. ఈ ధరలు ఎంత ముందుగా ప్రకటన జరిగితే, అది ప్రభావం అధికోత్పత్తిపై అంత అధికంగా ఉంటుందన్నారు.

ధాన్యసేకరణ పక్షంలో ప్రారంభం కావాలని శ్రీశాస్త్రి యింకో ముఖ్యమైన సూచన చేశారు.

నవంబర్ ఎన్నికల్లో జాన్సన్‌కు విజయం

తప్పదని సమూనా పోలింగులో జోస్యం

న్యూయార్క్, అక్టో. 26: ప్రజాభిప్రాయం ఏ విధంగా వున్నదీ తెలుసుకునేందుకు జరిగే సమూనా పోలింగులో అమెరికా అధ్యక్ష ఎన్నికలలో శ్రీ జాన్సన్‌కు బ్రహ్మాండమైన విజయం లభించగలదని గోచరం అయింది.

ఈ పోలింగు 64 శాతం జనం శ్రీ జాన్సన్‌కు అనుకూలంగా ఓటు చేశారు పెటెర్ గోల్డ్‌వాటర్‌కు 29 శాతం ఓటు వచ్చాయి. 7 శాతంమంది తటస్థంగావుండి పోయారు

సింహళ మంత్రులతో మంతనాలు

కొలంబో, అక్టో 26: సింహళ భాషీయుల సమస్యపై వేట ఉదయంవర్గులు కొన్ని సీగాయి ఉభయ ప్రతిపక్షాలకు చెందిన నలుగురు మంత్రులూ కలుసుకొని 45 నిమిషాలసేపు మంతనాలు జరిపారు. తర్వాత అధికారుల స్థాయిలో ఈ సంతనాలు కొనసాగుతాయి

గుడ్డుబండితో ట్రక్కు ఢీ

[illegible] మంది మృతి

[illegible] 26: టర్కీలో ఒకగుడ్డు [illegible] ఢీ కొట్టి కుప్పంయవల్ల [illegible] 19 మంది మరణించారు. [illegible] 450 [illegible] ట్రక్కు [illegible] క్రాసింగ్‌వద్ద

తిరుపతిలో ఆహార పరిస్థితి అధ్వాన్నం

10 డిపోలు పెట్టాలని నిర్ణయం

తిరుపతి, అక్టో. 25: తిరుపతిలో ఆహార పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. అనేక మంది ఉద్యోగులు బియ్యం తెచ్చుకునేందుకు రేషన్ పెట్టారు కాని లాభంలేకపోయింది. ప్రజలలో యాందోళనలు ఎక్కువైనాయి.

స్థానిక వర్తకులు కొందరు చెన్నై పర్మిట్లపై బియ్యం తెప్పించి చాలా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. ఈ విషయం తమకు తెలియదని జిల్లా అధికారులు అంటున్నారు.

నిన్న ప్రజలు ఒక వర్తకుడిపైకి గుంపుగా వెళ్లి గొడవచేశారు. ఈగానో జిల్లాస్థాయి ఆఫీసరు కూడా వెళ్లారు. అతనివద్ద 201 బస్తాలు బియ్యం స్వాధీనం చేసుకుని పర్మిట్ లేకుండా బియ్యం తెచ్చే లారీలపై నిఘా పెట్టారు. ప్రతికా విలేకరులు, ఆహారమంత్రి శ్రీ బలరామి రెడ్డిని కలుసుకొనివారికి పరిస్థితి వివరించారు. వర్తకులవద్ద నిల్వలన్నీ స్వాధీనం చేసుకో వలసిందని జిల్లా కన్జ్యూమర్ అధికారిని మంత్రి ఆదేశించారు. ఈ ప్రకారం పట్టణంలో 1553బస్తాల నిల్వలను స్వాధీనంచేసుకున్నారు. జిల్లా కలెక్టరు, జిల్లా సప్లై అధికారులు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి నరసింగారావు జిల్లా హోల్‌సేల్ సహకార సంఘ అధ్యక్షులు వెంగళ్వరాయ నాయుడు, మంత్రి బలరామి రెడ్డి, పరిస్థితి చర్చించి, రెండేసి వారాలకొక్కొక్క డిపో చొప్పున 10 డిపోల ఏర్పాటు చేయాలని బియ్యంగోధుమ చక్కెర కంట్రోలు ధరకు సప్లై చేయాలని నిశ్చయించారు.

ఆరు ఆధునిక బియ్యం మిల్లులు

బాణేపల్లిగూడెంలో ఒకటి ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టో. 25: సాంద్ర వ్యవసాయ జిల్లా పథకమున్న ప్రాంతాలలో పర్మిట్లు చేయబడిన ఆరు ఆధునిక బియ్యం మిల్లులలో నాలుగు మహారాష్ట్ర సంఘములో ఉండగలవని తెలుస్తోంది.

మిగిన రెండు మిల్లులలో ఒకటి (ఆంధ్ర) రాయలసీమ (కడప జిల్లా) తిరుపతూరు(మద్రాస్) సూర్యా (పశ్చిమబంగాల్) లలో పర్మిట్లు చేస్తారు.

మిగిలిన రెండు మిల్లులలో ఒకటి (పశ్చిమ బెంగాల్) బోలా (బీహార్) లో ఉంటాయి.

1965 జనవరి ఆఖరుకు బిహార్, పశ్చిమ బెంగాల్‌లలో ఆర్డర్లు చేసిన యంత్రాలు చేరేందుకే మహారాష్ట్ర మిల్లులకు భవనాలు సిద్ధమవు వీలవుతుంది.

రాజధానిలో తినుబండారాల ధరలు

పెసరట్టు 40 పైసలు

హైదరాబాద్, అక్టో. 24: జంట నగరాల్లోని చాలా దక్షిణాది హోటళ్లు తినుబండారాల ధరలను హెచ్చించారు.

20 పైసలకు అమ్మే ఉప్మాను 25 పైసలకు అమ్ముతున్నారు. వూతప్పం, పెసరట్టు మసాలాదోసె వెలను 40 పైసలు, వూరీ ఇడీలను 30 పైసలకు హెచ్చించారు.

వంట నూనెలు, తృణధాన్యాలు, పప్పుల ధరలు బియ్యం ధరలు పెరిగినందున ధరలను హెచ్చించినట్లు తెలుస్తోంది.

ఇదే విధంగా మాంసాహారం ఖరీదును ప్లేటుకు 10 పైసలు హెచ్చించారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, అక్టో. 24: బీహారు గవర్నరు శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ సతీసమేతముగా వచ్చి రాజభవన్‌లో దిగారు. వ్యా. పి. చంద్రారెడ్డి, శ్రీమతి చంద్రారెడ్డి గవర్నరును, శ్రీమతి పద్మమ్మ తాను పిల్లలను, కలుసుకున్నారు.



క్రెమ్లిన్‌లో సోవియట్ ప్రధాని కుశ్చేవ్ కార్యాలయ భవనంలో విద్యుద్దీపాలు 14-వేది రాత్రి చాలా ప్రొద్దుపోయేవరకు వెలుగుతూనే వున్నాయి. ఆయన ఆరోజే అవధిమీరిన వారిని అప్పీంటు చేసి టాప్ ప్రమోటించింది. ఈ భవనానికి ఎదురుగా రెడ్ స్క్వేర్ కనిపిస్తుంది. అక్కడ అంటార్కిటికా యాత్రికులకు స్వాగతం నిమిత్తం గొప్ప అలంకరణలు జరిగాయి. —యు. పి. ఐ.

చిల్లర దుకాణాలకు రోజుకుబస్తాలబియ్యం

కార్పొరేషన్ డివిజన్లను నలుగురు టోకు వ్యాపారస్థులకు జోడింపు

మదరాసు, అక్టోబరు 26: మదరాసు ఆహార ధాన్య వ్యాపారస్థుల లైసెన్సింగ్ ఉత్తరువు (1964) క్రింద లైసెన్సు లిచ్చిన చిల్లర వర్తకులను నలుగురు టోకు వ్యాపారులకు జోడిస్తూ మదరాసు కలెక్టర్ నేడు ఉత్తరువులు జారీచేశారు. ఈ చిల్లరవ్యాపారస్థులు, టోకు వ్యాపారులనుంచి బియ్యపు సప్లయిలు సేకరించి వినియోగదారులకు సరఫరా చేస్తారు.

చెటినుంచి అమ్మోకివచ్చిన ఈ ఉత్తరువు ప్రకారం మొత్తం ఈ 561 మంది చిల్లర వర్తకులకు ఒక్కొక్కరికి రోజుకు అయిదు బస్తాలచొప్పున బియ్యం సప్లయిచేస్తారు.

తంజావూరు, తిరుచిజిల్లాలను పి ఉన్నదు బియ్యం విడవకుండా వస్తూనే ఉన్నాయనీ ఆంధ్రనుంచి వచ్చిబియ్యం పెద్దమొత్తాల్లో వేడ దేపో రానున్నాయనీ ప్రభుత్వప్రతినిధి ఒకడు నేడు తెలియజేశారు.

1 నుంచి 18 వరకు, 20 న కార్పొరేషన్ డివిజన్లలోని చిల్లర లైసెన్సుదారులు అను ఓ. ఎస్. శ్రీ వి వా న న్ కు కోర్ట్ మర్చంట్‌పేటి మదరాసు), 21 నుంచి 55 వరకు డివిజన్లవరకు వి. వ్రజవేలు మొదలియార్‌ను (వాల్‌టాక్స్‌రోడ్డు మదరాసు), 56 నుంచి 75 వ డివిజన్‌వరకు మదరస్‌పేట్ కో ఆపరేటివ్ సప్లయి అండ్ మార్కెటింగ్ సొసైటీకి ((గాన్ ఫారమ్ గోడౌన్, వామియర్స్‌రోడ్డు, నందనం మదరాసు), 76 నుంచి 100 వరకుగల డివిజన్లను సత్యనారాయణ స్ట్రీట్స్ (స్టెన్‌క్రాఫ్ట్‌రోడ్. ట్రిప్లికేన్, మదరాసు)కు జోడించారు.

చిల్లరవర్తకులు, తమ రోజువారీ అయిదు బస్తాల కోటాను సేకరించాలంటే ముందుగా తమపేర్లను, తమను జోడించిన అయా టోకు వ్యాపారస్థులవద్ద నమోదు చేసుకొని, ఎప్పటికప్పుడు జారీచేసే సప్లయిలను వారు కోటాకి ఒక స్టాను పుస్తకం రూపంలో భాలాను ప్రారంభించారి.

టి. యు. సి. ఎస్‌లచే పచ్చిబియ్యం అమ్మకం

టి. యు. సి. ఎస్. దుకాణాలు యిక మీదట పచ్చిబియ్యం, గోధుమలు, గోధుమ పిండి, రవ్వ మొదలైన సరుకులను మాత్రమే విక్రయిస్తాయి. ఉప్పుడుబియ్యం అమ్మకం చిల్లరవర్తకులకు అప్పగించబడుతుంది. వీరు త్వరలో గోధుమలుగూడా అమ్ముతారు.

మదరాసు నగరాన్ని, శివార్లలోని పరిసర ప్రాంతాలను ఒకే ప్రాంతంగా పరిగణించి, కుటుంబాలకి చౌకార్డుల ప్రతిపదికపై బియ్యపు పంపిణీని ఒకేపద్ధతిలో నిర్వహించటం జరుగుతుందని, ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లేముందు విలేకరులగోష్ఠిలో ప్రకటించారు.

వ్యవసాయ తరుణం అప్పులు పంట అమ్మగానే వసూళ్లు

ఆంధ్రలో త్వరలో పథకం: సహకార మంత్రి శ్రీ రామస్వామి వెల్లడి

కర్నూల్, అక్టోబర్ 25: వ్యవసాయ తరుణాన్నిబట్టి ఋణాలవసూళ్లు రైతుల్ బ్యాంకు సూచనల ననుసరించి వసూళ్లు ఈ రెండు పద్ధతులను ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ప్రవేశపెట్టటం జరుగుతుందని ఆంధ్ర సహకారశాఖమంత్రి శ్రీ తోట రామస్వామి విన్న యిక్కడ స్థానిక జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు సిబ్బంది సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

ఇటీవల మార్చబడిన సాంద్ర వ్యవసాయ పథకం (స్కీమ్ ఫ్లాన్) క్రింద, ఒక ప్రత్యేక వ్యవసాయ తరుణంలో రైతుకు ఖచ్చితంగా ఎంత అవసరమైతే అంతవరకే ఋణాలను పరిమితంచేయటం జరుగుతుందనీ, రైతు తన ఉత్పత్తిని అమ్మివేయటంతోనే ఋణాలను తిరిగి చెల్లించవలసి ఉంటుందని మంత్రి చెప్పారు.

ఈ చర్యలవల్ల రైతులు, ఋణాలను వ్యవసాయపు పనులకుకాకుండా యితర కార్యకలాపాలకు వినియోగిస్తున్న ప్రస్తుత పద్ధతికి స్వస్తి చెప్పుతుందన్నారు.

సహకారఉద్యమం దేశంలో వివిధ రంగాల్లోను, ఎంతో అభివృద్ధి చెందినప్పటికి సహకారసంఘాలు, పనిపాటల్లో విపరీతమైన జాప్యంమూలంగా, వ్యవసాయదారులకు తదితర వృత్తులవారికి సకాలంలో అవసరమైన సహాయం అందక, అపకీర్తిపాలవుతున్నాయని సహకారమంత్రి చెప్పారు.

పనిపాటలు శీఘ్రంగా తెనిలేటట్లు తాను కొన్ని ప్రతిపాదనలు జారీచేశానని, వీటిని గురించి వివిధశాఖలుచేసిన సూచనలను పరిశీలించి తుది ఆదేశాలు జారీచేస్తానని గూడా శ్రీ రామస్వామి చెప్పారు.

బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ కేశవరావు మంత్రికి స్వాగతం చెప్పారు.

ఈ సమావేశానికిముందు సహకారమంత్రి స్థానిక సహకారపాల సరఫరా యూనియన్‌ను పాలశుద్ధి కేంద్రాన్ని దర్శించారు.

సంగ్రహ వార్తలు

మద్రాసులో జరుగుతున్న ఎస్. యు. సి ఫుట్‌బాల్ టోర్నమెంటులో శుక్రవారంనాడు బెంగుళూరు జట్టు ఇండియన్ బెలిఫోస్ ఇండస్ట్రీస్‌ను 5—1 గోలులతో వోడించింది.

భారతదేశంలోని పేర్పేరు సర్కసు కంపెనీలు కలిసి ఒక బృందాన్ని 1967 లో జరోపాలో ప్రజా ప్రదర్శనకు పంపగలదని హైదరాబాద్‌లో రేయాన్ సర్కసుకు చెందిన శ్రీ రామన్ శుక్రవారంనాడు గాలియట్టేశారు.

1965 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత నెక్స్ట్ పెమొరియల్ వాలీబాల్ టోర్నమెంటుకు రక్షణ ఇంజనీరింగ్ మెడికల్ సర్క్స్ (హైదరాబాద్) ప్రాయోజకుడు శ్రీ సాన్. నరసింగ్ వెయ్యి రూపాయల ట్రాఫీ ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ వార్త.

సంజీవయ్య కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్ 26: కేంద్ర వార్తాసమాచార మంత్రి శ్రీ సంజీవయ్య ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు నవంబరు 5 న వస్తారు. నవంబరు 6 న విజయవాడమీదుగా గుంటూరుకు బయలుదేరివెడతారు. అక్కడ అఖిల భారత కాంగ్రెసు సమావేశాలలో పాల్గొని నవంబరు 10 న తిరిగి గుంటూరునుంచి హైదరాబాద్‌కు చేరుకుంటారు. ఆ రాత్రే ఢిల్లీకి బయలుదేరివెడతారు.

టోక్యో, అక్టోబర్ 26: రోగ్రెసు లైవున్న శ్రీ ఇకేడ తమ ప్రధానమంత్రి పదవికి ఇచ్చిన రాజీనామాను జపాన్ లిబరల్ డెమొక్రాటిక్‌పార్టీ కార్యవర్గం ఆమోదించింది.

పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గాలకు పూర్తిరక్షణ

ఎన్నికల ప్రణాళికలో అయూబ్ హామీ

కరాచి, అక్టోబరు 25: వచ్చే మార్చిలో తాను తిరిగి అధ్యక్షుడుగా ఎన్నికైనట్లయితే పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గాల ప్రజలకు పూర్తి రక్షణ నిచ్చు పాయాలు కల్పించగలవని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు.

1300 బదజాలం గల ఈ ప్రణాళికను బహిరంగ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన వెల్లడిచేశారు. అల్పసంఖ్యాక ప్రజలకు సమానహక్కులు, అధికారాలు, అవకాశాలు కల్పించగలమని అన్నారు.

కాశ్మీర్‌సమస్యలో అల్పక్షణ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నవారందరికీ నైతికంగా సహాయం చేయగలమని. సమితి కాశ్మీర్ ఉప సంఘం తీర్మానాలప్రకారం ఆ రాష్ట్రప్రజల స్వయం నిర్ణయహక్కు అమలు జరిగేట్లుగా కృషి చేయగలమని అయూబ్ చెప్పారు. వలస అధిపత్యం క్రిందగాని, సామ్రాజ్యాధిపత్యం క్రిందగాని, మరే రకమైన బానిసత్వంగాని ఉన్న ప్రజలవిముక్తికి పాకిస్తాన్ తోడ్పడుతుంది. పాకిస్తాన్ ప్రయోజనమే ప్రధానంగా ఇతర దేశాలతో సంబంధాలు కలిగివుంటుందని, మిగతాదేశాలతో ముఖ్యంగా పొరుగురాజ్యాలతో స్నేహపూర్వక సామరస్యాలు పెంపొందించేందుకు కృషి చేయగలమని ఈ ప్రణాళికలో విశదం చేశారు.

అయూబ్ బెదిరింపు

కరాచి, అక్టోబర్ 24: మిస్ ఫాతిమా జిన్నాకు పాకిస్తాన్ అధ్యక్షపదవికి ఎన్నుకుంటే, పాకిస్తాన్ సర్వనాశనమై పోతుందని, తనగోయ్యి తానే తీసుకొన్నట్లు అవుతుందని పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ అన్నారు.

అక్టోబర్ 22 న సుక్కూర్ (సింధు) లో జరిగిన ఒక బహిరంగసభలో తనవ్యతిరేకి శ్రీ అయూబ్‌ఖాన్ మిస్ జిన్నాను అతి తీవ్రంగా విమర్శించారు.

అధ్యక్షపదవి అభ్యర్థికి వుండవలసిన లక్షణాలు ఆమెలో మృగ్యం అన్నారు. ఆలోచ లక్షణాలను ఒక జాబితాగా ఇచ్చారు.

(1) మిస్ జిన్నాకు జాతీయభాష సరిగ్గా రాదు. (2) పాకిస్తాన్ భూగోళం ఆమెకు పూర్తిగా తెలియదు. (3) పాకిస్తాన్ ప్రజలు ఏమి కావాలనుకొంటున్నారో, వారి ఆశయాలు ఏమిటో ఆమెకు తెలియదు. (4) పరిపాలనలో ఆమెకు అనుభవం లేదు.

ప్రతివక్షాలన్నీ పాకిస్తాన్‌ను మిస్ జిన్నాకు "మెరాప్"గా (స్వంతఆస్తిగా) దిద్దుదామని చూస్తున్నామనీ, ఆమె పాకిస్తాన్ నిర్మాత సోదరి కావడంవల్ల వారికి ఈ ఆలోచన వచ్చిందని, అయితే పాకిస్తాన్ ఏ ఒక్కరి సొత్తు కాదని, 10 కోట్లమంది పాకిస్తానీల సొత్తు అని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ అయూబ్‌ఖాన్ నవాలా మౌదూదీనిగూడా విమర్శించారు. ఆయన్ను మతోన్మాదిగా దాక్కోవద్దన్నారు. గడ్డం తీసివేసి; రాజకీయాలలో ప్రవేశించ వలసిందిగా నవాలు చేశారు.

తన్ను నియంతత్రింద ప్రతిపక్షాలు విరూపిస్తూ వుండటం విషయమై ప్రస్తావించి, నియంతలెవరూ ఎన్నికలు జరిపించరని, పీఠం కోసం బయలుదేరారని, నటులలంతో అధికారంలో వుంటారని శ్రీ అయూబ్ ఆ విమర్శకు సమాధానం ఇచ్చారు.

రాజమండ్రి, అక్టో. 24: వచ్చేనెల సెంట్రల్ ఎక్సైజుశాఖ తాలూకు ఇన్స్పెక్టరు శ్రీయుతులు కె.వి. సుబ్బారావు, పి. అప్పారావు, ఎం. కుటుంబరావు వారు ఈ నెల 21 వ తేదీన 145 మేరు సీసాలతోగల స్వాధీనం చేసుకున్నారు. స్థానిక స్టేషన్ కొలతలు లోపాలు నుండి పంపబడిన ఈ సీసాలాన్ని విచారణలో తయారు చేయబడినవి. (ప్రా.వి.)

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పెట్టుకుని ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, సర్టిఫికెట్టు రిజిస్ట్రేషన్ కాలేజిద్వారా డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

మంచిపుస్తకాలు

జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు ... రూ 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు ... రూ 3-50
సంతానము - గర్భనిరోధానికి 60 సలహాలు మాత్రలు ... రూ 3-50
వాస్తు భగవద్గీత, శ్రీరాధి పత్రసుబ్రహ్మణ్యశాస్త్రి వి పి పద్ధతుల్లో మీ ఇంటికి పంపబడును
కేశవదాస్ బుక్‌సెల్లర్స్, ఎలూరు, ఆంధ్ర

దివ్యమైన వ్రాతకు! నిజంగా పగోడా ఫౌంటెన్‌పెన్ మరియు బాల్‌పెన్

పినకోష్ట ఏజెన్సీ (ఇండియా) ఒల్డ్ పాత్రా రోడ్, అకోలా, బరార్

మరల వస్తుంది!

రెండు యేండ్ల తరువాత, బ్రహ్మాండమైన, మనోజ్ఞమైన కార్నివాల్

* "వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శనము", వరంగల్లు *

(ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ వారి యాజమాన్యము)

పారిశ్రామిక, వాణిజ్యవస్తుప్రదర్శనమునకు ఒకమంచిఅవకాశం

తేదీ 14-11-1964 నుండి 10-12-1964 వరకు

సెంట్రల్ జెయిల్ ఎదుర, వరంగల్లు.

స్టాల్సుకు దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది : 2-11-64
హాస్టల్స్, సైకిల్ స్టాండ్స్ వేలం వేయు తేది : 31-10-64

వి. రవీంద్రనాథ్, జనరల్ సెక్రటరీ.



మీ పిల్లలు కూడా ఆదాచేసి మితవ్యయం చేసే అలవాటుని

ఐ.ఓ.బి. మైనర్స్ సేవింగ్స్ అకౌంటు

ద్వారా అలవాటు చేసుకోనివ్వండి. ఈ అకౌంటుకి 12 సంవత్సరాల వయస్సు దాటిన పిల్లలు అర్హులు.

వివరములకు సమీప ఐ.ఓ.బి. బ్రాంచీకు అడగండి

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్ సెంట్రల్ ఆఫీసు: మద్రాసు.

M. Ch. సుబ్బయ్య, చీఫ్ మేనేజర్ K. M. నంజప్ప, జనరల్ మేనేజర్

IWT/IOB/2754

మీ సమీపమందలి ఐ. ఓ. బి. బ్రాంచి:—విజయవాడ, మునిసిపల్ ఆఫీసు రోడ్డు — గుంటూరు, 'ఇండియన్ చేంబర్ ఆఫ్ కామర్స్ భవనము', మెయిన్ బ్రాంచ్ రోడ్డు — ఖమ్మం, 22/391, రత్నాపురం—కాకినాడ, 14/28-1-7 B, మెయిన్ రోడ్డు — రాజమండ్రి, 15-218, మెయిన్ రోడ్డు — నెల్లూరు, 14/2-6, బ్రాంచి రోడ్డు — హైదరాబాదు, 5-1-743, బ్యాంక్ వీధి, మల్టాన్ బజార్.

కోట్లపై పరిదవెల్ప తగిలిన గ్రామాలను కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య ప్రభృతులు ఇటీవల దర్శించారు.

హైద్రాబాద్ వార్తలు

కల్యాణోత్సవానికి విరాళాలు

హైదరాబాద్, అక్టోబరు 23: ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి సతీమణి శ్రీమతి వరప్రసాదమ్మగారు శ్రీశైల దేవస్థానములో నిత్య కల్యాణ పథకముక్రింద శ్రీభ్రమరాంబ మల్లికార్జున కల్యాణోత్సవము ఒకరోజు జరపడానికి రు 1116 లు విరాళము ఇచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి సతీమణి శ్రీమతి రాజమ్మ ఒకరోజు దేవతామూర్తుల కల్యాణోత్సవానికి మొన్న శ్రీశైలం సందర్శించినప్పుడు రు 1116లు విరాళము ఇచ్చారు.

శ్రీశైలందేవస్థాన బస్సు కార్మికుల కోర్కెలు

హైదరాబాద్, అక్టో 23: శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలికి దేవస్థానం బస్సు కార్మికులు జీతాలు హెచ్చింపాలని కోరారు.

వారి విజ్ఞప్తిలో ఇలావున్నది: "శ్రీశైలం బస్సుల పనివారిలో ఏడు సంవత్సరాలనుంచి ఒక్కసంవత్సరం పరకు నర్వీసుకలవారం వున్నాము. ఈ రోజువరకు మాలో ఒక్కరికి కూడా ఇంక్రిమెంట్లు లేవు జీతాలు, బత్తాలు సక్రమంగా లేవు. మాకు దేవస్థానమువారు ముందుజమచున్న స్కేలు రు 64+75 లు (రోజుకు రు 2-50 లు బత్తా.) కండక్టర్ జీతము 54 + 75 లు (రోజుకు రు 2-50 లు బత్తా) ఇస్తూవున్నారు. జీతాలు పెంచి బత్తాలు తగ్గించివేశారు. డ్రైవరుకు డయివర్ జీతము రు 104+22-50 లు బత్తా (రోజు 75 పైసలు బత్తా) కండక్టరుకు జీతము 80+22-50 లు (రోజుకు 75 పైసలు బత్తా) మేము జీతాలు పెంచమని కోరినఫలితముగా డ్రయివర్‌కు రు 12.50 లు కండక్టర్‌కు 16.50 తగ్గించివేశారు.

అధిక ధరలవలన అర్థాకలితో మా కుటుంబాలు ఎన్నిరోజులు బతుకగలవో ఆలోచించగలరని కోరుతున్నాము. మేముకోరునది తిరువతి దేవస్థానమువారు ఏవిధముగా మోటారు కార్మికులకు జీతభత్యాలు ఇస్తున్నారో అదే విధంగా మాకు కూడా ఇవ్వాలని శ్రీ శ్రీశైలం దేవస్థానబోర్డు సభ్యులను ప్రార్థిస్తున్నాము."

శ్రీ క్రొవ్విడి లింగరాజు

అక్టోబరు 31 న షష్టిపూర్తి ఉత్సవం

రాజమండ్రి, అక్టోబరు 22: సుప్రసిద్ధ కాంగ్రెసువాది—భారత సేవక సమాజ తూర్పు గోదావరిశాఖ అధ్యక్షులు అయిన శ్రీ క్రొవ్విడి లింగరాజుషష్టిపూర్తి ఉత్సవము31-10-64 నాడు వారు లోగడ అధ్యక్షులుగా వ్యవహరించిన పురపాలక సంఘ సమావేశమందిరంలో ఆంధ్రప్రదేశ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (శ్రీ లింగరాజు మాతామహులు) గారి నివాస (వదేశం)గారి అధ్యక్షతను జరుపబడి. సాయంత్రం యిక్కడ సమాచార కార్యాలయంలో ఆడ్వొకేటు శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య అధ్యక్షతను జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

యీ క్రింది వారితో షష్టిపూర్తి ఉత్సవ నిర్వహణ సంఘం నిర్వడింది.

శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య (అడ్వొకేటు) అధ్యక్షులు, ఉపాధ్యక్షులు (1) శ్రీ తలవర్తి వెంకటస్వామి (నిరు కోశాధికారి కూడా) (2) శ్రీ ఉదితశేషగిరిరావు (ప్రధాన కార్యదర్శి). (3) కొట్టుబత్తుల సత్యనారాయణ (కోరుకొండ పంచాయితీ సమితి అధ్యక్షులు), (4) శ్రీ దంటు భాస్కరరావు ఎం. ఎల్. ఎ. (కాకినాడ), (5) శ్రీ ఏలేటి నారాయణమూర్తి (పిలగోడు).

కార్యదర్శులు:— (1) శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు (2) శ్రీ నందల సీతారామాంజనేయులు.

సభ్యులు: శ్రీ పోతుల సీతాభ్యదయరావు, శ్రీ నిడమర్తి వెంకటనరసింహం, శ్రీ ఖమ్మూరి చెన్నమల్లి భార్జునుడు, శ్రీ ముదిగొండ చంద్రశేఖరం, శ్రీ కాండ్రు సీతారామయ్య, శ్రీ బత్తిన సుబ్బారావు ప్రభృతులు 20 మంది సభ్యులు. (వ్య. వి.)

విద్యానగర్‌లో ఆలయ నిర్మాణం

హైదరాబాద్, అక్టోబర్ 22: విద్యానగరవాసులు గృహనిర్మాణ సంఘం (గ్రంథాలయంలో సమావేశమై శ్రీ యూసుఫ్ ఆలీఖాన్ దానముచేసిన స్థలంలో ఆలయం నిర్మించాలని నిశ్చయించారు. ఈ నిర్మాణమునకు గాను గృహ నిర్మాణసంఘం రు 1,000 లు విరాళము ఇచ్చారు. శ్రీ వేదుల నాగేశ్వరరావు, ఇతరవాసుల విరాళాలతో పనికిను సర్దించారు. శివరాత్రితోగా ఆలయాన్ని నిర్మించే నిమిత్తము శ్రీ ఎమ్. సూర్యప్రకాశం అధ్యక్షులుగా ఒక ఉపసంఘం ఎన్నుటు అయింది.

విజయనగరంలో విద్యార్థికి కటకటలు

పోలీసు సూపరింటెండెంట్ హామీ

విజయనగరం, అక్టో

నీరానుండి పంచదార ఉత్పత్తికి 100 ఫ్యాక్టరీలు

గీతపనివారికి పని కల్పించే పథకంక్రింద స్థాపనకు ప్రభుత్వ నిర్ణయం : మంత్రి వెల్లడి

గిద్దలూరు, అక్టోబరు 4 : మద్యపాననిషేధచట్టం విజయవంతం కావటానికి, కృష్ణాజిల్లా మంతవల్లి పంచాయతీ సమితిలో ప్రారంభించిన పైలట్ స్కీమును ఈ సంవత్సరాంతానికి మరికొన్ని కేంద్రాలలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. నీరానుండి రోజుకు ఒక టన్ను పంచదార ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలను నూరింటిని స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర మద్యనిషేధ శాఖామాత్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడిక్కడ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ మద్యపాననిషేధ కార్యకర్తల ద్వితీయ సమ్మేళనంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ, మద్యనిషేధచట్టంవల్ల జీవనోపాధి కోల్పోయిన గీత పనివారికి ప్రత్యామ్నాయంగా పని కల్పించేందుకు కూడ ప్రభుత్వం పద్ధ పథకాలున్నాయనీ, వాటి మేరకు నీరానుండి పంచదార ఉత్పత్తిచేసే 20 ఫ్యాక్టరీలను ఈ సంవత్సరాంతంలోగా నెలకొల్పనుకుంటామని ఆయన చెప్పారు.

సమ్మేళనాన్ని రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభించారు.

మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు :

"భారతదేశం మొత్తంమీద మద్యపానానికి వ్యతిరేకమైన భావధోరణులు నిజానికి మన ఆంధ్రదేశంలోనే ఎక్కువేమో అనిపిస్తుంది. మద్యనిషేధంవల్ల నీరు చూపుతున్న పట్టుదలే యావద్భారతానికి ఒక నిర్దిష్టమైన మార్గాన్ని చూపించగలదని నేను విశ్వసిస్తున్నాను.

మీ అందరియొక్క నైతికబలం ఆధారంగా నా శాఖను నేను కొత్త మార్గాల ద్వారా విజయవంతం చెయ్యగలననే ధైర్యం కూడా నాకు ఉంది. ఈ రెండు రోజుల సమాలోచనలలో మీరు ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకొనిపోవటానికి మంచి పథకాలను రూపొందించగలరని విశ్వసిస్తున్నాను.

ప్రజలలో కలసి మెలసి ఉండేవారు ఎప్పుడు నమాలోచనలు జరిపి తగు పథకాన్ని రూపొందించి ప్రభుత్వానికి సహాయపడటం మనదికి చాలా గొప్ప విషయం. నా శాఖకు అవిభక్తగా మీ సహాయం చాలా అభిలషిస్తోంది. అందుకు నేను చాలా కృతజ్ఞుడను.

అట్టడుగాయాన్ని లోటువరిచే మద్యనిషేధాన్ని ఎవరు తలపెట్టమన్నారని పాలుగు వైపుల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. అయినప్పటికీ పామాన్య ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచటానికి మద్యపాన నిషేధం ఒక మార్గమని జాతీయోద్యమ కాలం నుంచి మనం చేసిన ప్రచారానికి ఒక రూపం యివ్వక అవ్వలేదు. దానిని విజయవంతం చేయడానికి గట్టి ప్రయత్నం చాలా అవసరం. ఈ ఉద్దేశంతోనే పైలట్ స్కీమును రూపొందించటం జరిగింది. దీనిని మొట్టమొదట కృష్ణాజిల్లా మండవల్లి పంచాయితీ సమితిలో ప్రారంభించి చూచాం. అక్కడ శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారి ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రొహిబిషన్ సిబ్బందితో సహకరించి చట్టవ్యతిరేక శక్తులను అణగద్రొక్కటంలో మంచి ఫలితాలను రాబట్టారు.

మద్యపాన నిషేధ చట్టం విజయవంతం కావటానికి ఈవిధంగా ప్రజా సహకారాన్ని పొందే పథకం మొత్తం భారతదేశంలోని ఒక్క ఆంధ్రప్రదేశం మాత్రమే అమలు పరుస్తోంది.

ఈ చట్టంవల్ల జీవనోపాధిని కోల్పోయిన గీత పనివారికి ప్రత్యామ్నాయ వ్యవస్థకు కూడా ప్రభుత్వంవద్ద పథకా లున్నాయి !

ఇక నిషేధచట్టం అమలులో లేని తెలంగాణా ప్రాంతాన్ని కూడా మొత్తం రాష్ట్రంలో సమాన స్థాయికి తీసుకురావడానికి ఇప్పటికప్పుడే కొన్ని ప్రాథమిక చర్యలు గైకొనటం జరిగింది. స్టేట్ ప్రొహిబిషన్ కౌన్సిలువారితో నిష్ణాతులు కార్యక్షేత్రాలు ఐదింటిని ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమం కొనసాగించటం జరిగింది. ఈ క్షేత్రాలలో మద్యనిషేధ కార్యకర్తలు ప్రజలలో సన్నిహిత సంబంధాలను ఏర్పాటుచేసుకొని చక్కని కృషి కొనసాగిస్తున్నారు. ఈ విధానాన్ని నిషేధమున్న ప్రాంతానికి కూడా విస్తరింపచేయాలనే ఆలోచన కూడా ఒకటి ఉంది.

కనుక నిషేధం అమలులో ఉన్నచోట లేనిచోట అనే తేడా లేకుండా ప్రభుత్వంతో సహకరించి చిత్తశుద్ధితో పూనిక వహించవలసిందిగా మీ అందరిముందు నేను కోరుతున్నాను.

మద్యపాన నిషేధం విషయంలో మొత్తం భారతదేశం ఒకేదారిగల పద్ధతులను ఏవిధంగా అవలంభించాలనే భారత ప్రభుత్వం టేక్ హోమ్ కమిటీని ఏర్పాటుచేసింది. విషయం మీ అందరికి తెలుసు. ఆ కమిటీ తన రిపోర్టున అనుసరించి భారత ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుందో చేసి చూద్దాం.

ప్రజల మేలుగోరే ప్రభుత్వం మీ అందరికి అభిమానమైన ప్రొహిబిషన్ విషయంలో గట్టిపట్టుదలతోఉంది. చట్టవ్యతిరేక శక్తులను నిర్మూలించటంలో ప్రొహిబిషన్ సిబ్బంది పూనికతో పనిచేస్తున్నది. అయినా వీరు అక్రమాలు చోటు గమనించే సంఘటనలు లేకుండా పోలేదు. అటువంటి సంఘటనలను తమ దృష్టికి తెస్తే మీరు చేసిందే కార్యోన్ముఖులై తేనే మనందరి ఆశయం నెరవేరుతుంది."

కార్యకర్తలకు మంత్రి శ్రీ రామస్వామి విజ్ఞప్తి

చేపట్టిన మద్యనిషేధ కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేయడానికి కార్యకర్తలు స్వాతంత్ర్యోద్యమ కాలంనాటి చైతన్య స్ఫూర్తిని ఆవహించుకోవాలని మంత్రి శ్రీ తోట రామస్వామి విజ్ఞప్తి చేశారు.

తమ ప్రారంభోపన్యాసంలో ఆయన ఇంకా ఇలా అన్నారు : "నేనిని పట్టి చూచిన చైతన్యరహితంగానే ఉండిపోవటమనేది ఈనాడు అతిసామాన్యమైపోయింది. ఈ స్థబ్దత తాత్కాలికమైనదేనని కాస్త ప్రయత్నించి వాళ్ళ విదలుకుంటే జాతీయ జీవితంలో నవ స్ఫూర్తి తిరిగి విరాజమానం కాగలదని మనం గట్టిగా నిశ్చయించవచ్చు.

మద్యనిషేధ ఉద్యమంవంటి ప్రజల నైతిక స్థాయిని పెంపొందించే ఉద్యమాలకు శాసనం కంటే సాంస్కృతిక స్థాయే విస్ఫోటాత్మకమైన మార్పు తీసుకొనివస్తుంది. అటువంటి సాంస్కృతిక స్థాయిని ప్రజలలో అభివృద్ధిపరచడానికి మీ ఒక సంకల్పానిదే తుది తీర్పు. దోషాలను పరిహరించటానికి ప్రభుత్వం ఎన్ని శాసనాలు చేసినా లాభం ఉండదు. లాభం ఉండేదల్లా ప్రజలు ఆ శాసనాన్ని తమ శ్రేయస్సుకేనని గ్రహించగలిగినప్పుడే. అందుకు ఇటువంటి కార్యకర్తల సమ్మేళనాలు బాగా ఉపయోగపడుతవి.

'కల్లుగీత' అనేది మన సమాజంలో తరతరాలుగా ఒక గౌరవమైన భృతి. ఆ భృతిని కాస్తా చెడగొట్టే చట్టం చేయవలసి వచ్చేసరికి వేలాది గౌరవ భాజనులైన గీత కార్మికులకు కడుపు పెట్టుగా అది ఎదురు సమస్యలు కూర్చింది. కనుక మద్యపాన నిషేధ చట్టం సందర్భంలో ప్రభుత్వానికి ద్విముఖమైన బాధ్యతలున్నాయనేది మనం మరిచిపోకూడదు. దేశ శ్రేయస్సు కోసం కొందరిని ఒక వృత్తిలో నుండి తొలగించదలచుకొన్నప్పుడు వారి శ్రేయస్సుకు కూడా మన దగ్గర ఒక పథకం ఉండాలి. భారత ప్రభుత్వం బంగారం కంట్రోలు పెట్టినప్పుడు కూడా స్వర్ణకారుల విషయంలో ఇదే జరిగింది. వారికి ఉపాధి కల్పించటానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి.

ఈ సమ్మేళనంలో పాల్గొనే కార్యకర్తలు కేవలం త్రాగుడు దురలవాటుకు ప్రజలను దూరంగా ఉంచాలని ఉద్యమించటమే గాక అసలు దాని ఉత్పత్తే నన్నగిలిపోయే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలి. త్రాగేవాడికి వ్యసనం గాని తయారుచేసేవాడికి ఆదాయం ముఖ్యం గనుక ముందు తయారుచేసేవాడి ఆదాయమార్గంలో మార్పుకు మీ కృషిని కేంద్రీకరించండి. దానికి సహకారోద్యమంలో ఎన్నో అవకాశా లున్నాయి.

గీత పారిశ్రామికులకు గీత పనిని అలాగే ఉండనియ్యండి. తాటి ఈతల నుంచి వచ్చే రసం మనకు రావలసిందే ! దానిని మత్తు కలిగించే పదార్థంగా మారనీయకుండా ఉంటే అంతకన్న మహనీయమైనది మరొకటిలేదు. ఆ రసం మధురసం. ఆ మధువును మనం చక్కెర, బెల్లం, పర్చత్తులుగా ఉపయోగిస్తే గొప్ప ఆహార పదార్థంగా ఉపయోగపడుతుంది.

అంతకుముందు అధ్యక్షోపన్యాసకుడు శ్రీ బి. సి.హెచ్. రంగారెడ్డి మంత్రులకు, కార్యకర్తలకు స్వాగతం చెబుతూ, మద్యపాన నిషేధ చట్ట వ్యతిరేక దోరణులకు పూనుకొనేవారి నెదుర్కోవడమే మద్యనిషేధ కార్యకర్తలకు ముఖ్య సమస్యగా ఉందన్నారు.

మద్యనిషేధ కార్యకర్తలు నిశ్చిత చిత్తంతోను, సమర్పణ భావంతోను పనిచేయవలసి ఉన్నదని, మద్యనిషేధ ఉద్యమాన్ని విఫలం చెయ్యటానికి వ్యతిరేకశక్తులు సమీకృత ప్రయత్నాలను కొనసాగిస్తున్నందున కార్యకర్తలు మెలకువతో తమ కర్తవ్యమును నెరవేర్చవలసి ఉన్నదని శ్రీ టేక్‌చంద్ తమ సందేశంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రొహిబిషన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సి.హెచ్. రంగారెడ్డి నివేదికను సమర్పించారు.

రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ ఇటీవల హైదరాబాదు వచ్చినప్పుడు రాధాకృష్ణ బాలల మందిరాన్ని తిలకించినప్పటి చిత్రం.

విద్యుచ్ఛక్తి ఛార్జీల క్రింద రు. 3½ లక్షలు

నగరపాలక సంఘం ఆమోదం : సభ్యులకు అలవెన్సు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 25 : విద్యుచ్ఛక్తి వాడకపుఛార్జీల క్రింద 1964-65 బడ్జెట్‌లో రు. 3½ లక్షలు కేటాయిస్తూ నగరపాలకసంఘం నిన్న ఒక తీర్మానం ఆమోదించింది. మేయరు శ్రీ ఎం. ఆర్. శ్యామారావు అధ్యక్షత వహించారు.

కమిషనరు శ్రీ అజిత్‌సింగ్ మాట్లాడుతూ విద్యుద్దీపాల నిర్వహణక్రింద వెలకు దాదాపు రు. 75 వేల వరకు ఖర్చవుతున్నట్లు బిల్లులుచూడగా తేలుతున్నదని ఈ అదనపు కేటాయింపును ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌లోని రు. 7 లక్షల బుణంనుంచి భరించడం జరుగుతుందని సూచించారు. చర్చలో పలువురు సభ్యులు విద్యుచ్ఛక్తి తరుచు నిలిచిపోవడం, ఎక్కువసేపు నన్నయి కాకపోవడం, పాత బల్బులస్థానే క్రొత్తవి పెట్టడంలోగల ఆలస్యం గురించి ఫిర్యాదులు చేశారు.

"యాదగిరి హంప్సేస్ గుంటకాలసీ" పేరును "వివేకానంద నగర్" అని మారుస్తూ స్థాయీ సంఘం చేసిన నిర్ణయాన్ని ఈ సమావేశంలో ఆమోదించారు. ఈ మరికివాడ నిర్మూలన పథకానికి కీ. శే. శ్రీ నెహ్రూ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసినదే.

ప్రభుత్వం తమ సెప్టెంబరు 17ఉత్తర్వు సవరించాలని, నగరపాలక సంఘ సమావేశాలకు హాజరయ్యే సభ్యులకు వెలసరి ప్రయాణ బత్తెం మంజూరు చేయాలని కోరింది. ప్రత్యేక సంఘ సమావేశాలకు హాజరయ్యే వారికి రు. 150 వంతున ఆడ్‌హాక్ సంఘాల సమావేశాలకు హాజరయ్యే వారికి గరిష్ఠ బత్తెంగా రు 50 వంతున ఇవ్వాలని సూచించింది.

తీర్మానాన్ని శ్రీ సయద్ రహమత్ అలి (కాం) ప్రతిపాదిస్తూ కేంద్రరాష్ట్ర శాసన సభల సభ్యుల అలవెన్సు పెంచుతున్నపుడు కార్పొరేషన్ సభ్యులకుకూడా ఇట్టి హక్కు కలదని చెప్పారు. మజ్లిస్ సభ్యులు ఇద్దరు దీనిని వ్యతిరేకించారు. యు. సి. సి. సభ్యులు బలపరచారు. వెలకు రు. 50 చొలువని సుల్తాన్ సలాహుద్దీన్ బరాసి నాదించారు. శ్రీ ఎ. ఆర్. అబ్బయ్య ఒక సవరణ ప్రతిపాదిస్తూ వెలసరి అలవెన్సు రు. 100 ఉండాలన్నారు. కాని అది వీగిపోయింది. మజ్లిస్ సభ్యులు తీవ్రస్వరంతో తరువాత సభా నిష్క్రమణం గావించారు. తీర్మానం 42-2 వోట్ల తేడాతో వెళ్ళింది.

సమాచారశాఖ డైరెక్టరు

హైదరాబాద్, అక్టో. 25: సాధారణ పరిపాలనా శాఖ డిప్యూ కార్యదర్శి శ్రీ టి. రామచంద్ర రావు సమాచారశాఖ డైరెక్టరుగానే ఉంటారు.

మొదట్లో సమాచారశాఖ డైరెక్టరుగా నియమించ దలచుకున్న శ్రీ బి.పి.ఆర్. పిళ్ళను ప్లానింగ్ డిపార్టుమెంటు జాయింటు డైరెక్టరుగా నియమిస్తున్నారు.

శ్రీ రామచంద్రరావు ప్రశంసనీయంగా పని చేస్తున్నట్లు వారి అజమాయిషి క్రింద సమాచార శాఖ ఆదర్శ ప్రాయం కాగలదని ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులతో అన్నారు.

వలస పత్రాల్లేని కాందిశీకులు భారత్ వైఖరి

న్యూఢిల్లీ, అక్టోబరు 25: వలస పత్రాల్లేకుండా భారతదేశంలో ప్రవేశించే కాందిశీకుల విషయంలో తన విధానాన్ని భారత ప్రభుత్వం నేడు విశదం చేసింది.

అటువంటి వారు దేశంలో ప్రవేశించడానికి ఆటంకం అంటూ కల్పించబడదని, అయితే నవంబరు 1 తర్వాత భారతదేశంలో వలస పత్రాలతో ప్రవేశించే వారికి మాత్రమే సహాయ సౌకర్యాలు పరిమితం చేయబడతాని ప్రభుత్వ ప్రకటన తెల్పుతున్నది.

తెనాలి కాలేజి నూతన పాలకవర్గం

తెనాలి, అక్టోబరు 26 : తెనాలి ఎ. ఎస్. ఆర్. కాలేజి నూతన పాలకవర్గానికి క్రింది వారు ఎన్నికైనారు : శ్రీయుతులు వెలువోలు సీతారామయ్య (అధ్యక్షుడు), డా॥ కే. వీరయ్య (ఉపాధ్యక్షుడు, కోశాధికారి), వన్నవనేని వెంకటరావు (కార్యదర్శి), తుమ్మల జగన్మోహనరావు, కోళ్ళపూడి జ్వాలారావు, డా. కె. పాపారావు (సభ్యులు). (స్వ. వి.)

హైదరాబాద్, అక్టోబర్ 26 : 1964 ఆగస్టులో ఉత్తర విజయవుర్లోని నాగార్జున సాగర్ డాం పరిపాలనావిభాగం చీఫ్ ఇంజినీర్ కార్యాలయం సిబ్బందివారు జాతీయరక్షణ నధికి రు 10.50 విరాళంగా ఇచ్చారు.

సెప్టెంబరు 64 లో వల్గొండలోని పోలీసు సిబ్బందివారు రు 4 విరాళంగా యిచ్చారు.

4వ ప్రణాళిక ముసాయిదాలో పేర్కొన్న అంచనాలు, లక్ష్యాలు

జాతీయ అభివృద్ధి మండలిచే ఈ 27, 28 తేదీలలో విధాన నిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25: ప్రణాళికా సంఘం రూపొందించిన వాలుగవ ప్రణాళిక ముసాయిదాకు ఆధారభూతమైన అంచనాలు ఆశయాలపై విధాననిర్ణయాలుచేసేందుకు జాతీయ అభివృద్ధి మండలి ఈ 27, 28 తేదీలలో ఇక్కడ సమావేశమవుతోంది. ఇవి ప్రధానంగా సాధన సంపత్తి సమీకరణకు, ఆర్థిక పరిపాలనా విషయకమైన కట్టుబాట్లకు సంబంధించినవి.

ముఖ్యమంత్రులతో ఏర్పాటైన ఈ మండలికి ప్రణాళికా రచనలో విధాననిర్ణయాలు చేసే ఉన్నతాధికారం ఉంది. 1966—71 71 మధ్య కాలంలో అమలు కావలసిన ప్రణాళిక ప్రమాణాన్ని, లక్ష్యాలను, ప్రాధాన్యాలను ఇది నిర్ణయిస్తుంది. ప్రణాళికా సంఘం నివేదిక ప్రాతిపదికగా ఆ రెండు రోజులు ఇది చర్చలు జరుపుతుంది. వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తి, ఆదాయం, ఖర్చు, పొదుపు, ఆర్థిక వ్యవస్థ తాలూకు తదితర అంశాలకు సంబంధించిన లాక్ష్యాలకు అంచనాలు ఈ నివేదికలో ఉన్నాయి. వాలుగవ ప్రణాళిక అమలు ప్రారంభం అయ్యే లోగా దీనిని ఇంకా సవరించటం జరుగుతుంది.

ప్రణాళికప్రారంభంలో ప్రభుత్వ రంగం ఖర్చులు రు. 14500 కోట్లకువరి మితం చేయబడుతాయి. ఆ తరువాత మూడు వాలుగేళ్ళల్లో ఉత్పత్తి పెరుగుదల, సాధన సంపత్తి సమీకరణ, విదేశీ వ్యాపార లావాదేవీలలో సరిస్థితి సంతృప్తికరంగా ఉంటే మరో రు 1000 కోట్లు కేటాయించ వచ్చును.

ప్రభుత్వ రంగానికి కేటాయించే మొత్తం రు. 15500 కోట్లలో సుమారు రు7500కోట్లు కేంద్రప్రభుత్వం అధ్యర్యాన, రు. 7600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాల అధ్యర్యాన ఖర్చు అవుతాయి. కేంద్రపాలిత ప్రాంతాల అజమాయిషీలో రు. 400 కోట్లు ఖర్చు అవుతాయి.

సమాజ సుస్థిరతను దెబ్బతియ్యకుండా జాతీయోత్పత్తిని శీఘ్రంగా అభివృద్ధి పరచటం, ప్రజాబాహుళ్యానికి అవసరమైన సరుకులను, సేవలను సమకూర్చుటం, వాలుగవ ప్రణాళిక లక్ష్యాలని నివేదిక పేర్కొన్నది. ద్రవ్యోల్బణాన్ని నివారించటం, ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధి పరచటం, ఆదాయాలను, సంపదను సరియైన వ్యాయంగా పంచటం స్వయంపోషకత్వాన్ని త్వరితంగా సాధించేందుకు ప్రయత్నించటం వాలుగవ ప్రణాళిక అవసరాలని కూడా నివేదిక తెలియజేసింది.

తూర్పుపాకిస్తాన్‌కు జయప్రకాశ్ బృందం నవంబరు 26 న ప్రయాణం

కలకత్తా, అక్టోబరు 26: శ్రీ జయప్రకాశ్ శాంతిబృందం నవంబరు 26 న తూర్పుపాకిస్తాన్ యాత్రకు బయలుదేరుతుంది.

అక్కడ ఎన్నికలదృష్ట్యా ఈ బృందం ప్రయాణం అందాకా వాయిదావేయడింది.

ఈబృందం తూర్పుపాకిస్తాన్‌లో పారం పది రోజులపాటు పర్యటిస్తుంది.

కేరళ ఎన్నికలలో డి. ఎం. కే. పోటి

త్రివేంద్రం, అక్టోబరు 25: కేరళలో జరగనున్న ఎన్నికలలో పోటీచేయడానికి ద్రవిడ మున్నేత్రకజగం నిశ్చయించుకుంది. ఈ ఎన్నికలలో ఈపార్టీ అనుసరించదగు పద్ధతులను, ఉపాయాలను గురించి ఆలోచించడానికి శ్రీ అన్నాదురైను కలుసుకునేందుకు ఒక ఉప సంఘం నిర్ణయించింది

ద్రవిడమున్నేత్రకజగం కేరళశాఖ రెండు రోజులపాటు సమావేశమై ఈ నిర్ణయాలు చేసింది.

బుద్ధజయంతి పార్కులో మహాబోధి అంటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 : అనూరాధపురంలోని మహాబోధివృక్షపు అంట్లను నేడు ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ఇచ్చట బుద్ధజయంతి పార్కులో పాతిపెట్టారు. బుద్ధగ్రంథాలలోని మంత్రాలను బిక్షువులు పఠిస్తూవుండగా ఈ ఉత్సవం నడిచింది.

అతర్వాత ప్రధాని శ్రీ శాస్త్రి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో ఒక బహిరంగ సభలో నూట్లాడారు.

హైదరాబాద్, అక్టోబర్ 26 : సెప్టెంబరునెలలో రాష్ట్రీ కేంద్ర గ్రంథాలయాన్ని 16,368 మంది దర్శించారు. 8917 పుస్తకాలను జారీచేయటం జరిగింది. బాలల విభాగంలో 3085 మంది వచ్చారు. 42.5 పుస్తకాలను జారీచేశారు.

అదేకాలంలో 3384 మంది గ్రంథాలయ సభ్యులకు 2636 పుస్తకాలను జారీచేశారు.

4 వ ప్రణాళికలో 50 లక్షల టన్నుల నౌకలు నిర్మాణం

నౌకామండలి అధ్యక్షుని వెల్లడి : విశాఖ మెరీన్ ఇంజనీరింగ్ కళాశాల 1965 జులైలో ప్రారంభించాలని సూచన

విశాఖపట్నం, అక్టోబరు 24 : వాల్గవ ప్రణాళికలో నౌకా నిర్మాణంక్రింద నిర్దేశించవున్న లక్ష్యాన్ని, ప్రస్తుత లక్ష్యం 35 లక్షల టన్నులనుంచి 50 లక్షల టన్నులకు పెంచటంజరగవచ్చునని పార్లమెంటు సభ్యుడు, జాతీయ నౌకామండలి అధ్యక్షుడు పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి అయిన శ్రీ రఘునాథ్ సింగ్ యిక్కడ వెల్లడించారు.

వాల్గవ ప్రణాళికలో నౌకా నిర్మాణ పరిశ్రమకుగల అవకాశాన్నిగురించి చర్చించేందుకు గాను యీ 30వ కొచ్చిన్‌లో జరుగనున్న జాతీయ నౌకామండలి సమావేశంలో నూతన లక్ష్యాన్ని నిర్దేశించవచ్చునని ఆయన చెప్పారు.

తూర్పు కోసాలో రేవునట్టాలు. నౌకా నిర్మాణము ఎంతవరకు అరవృద్ధి సాధించిందీ పరిశీలించటంకోసం శ్రీ సింగ్ యిక్కడికి వచ్చారు. గత మూడురోజుల్లోను ఆయన హిందూస్థాన్ నౌకా నిర్మాణకేంద్రాన్ని, రేవును దర్శించారు.

విశాఖపట్నపువద్ద మెరీన్ ఇంజనీరింగ్, నౌకా నిర్మాణశాస్త్రం బోధనకు కళాశాల ప్రారంభించదలంచిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతిపాదనను ఆయన హర్షించారు. ఈ కళాశాల స్థాపనకు యింతకంటె ఉత్తమమైన ప్రదేశం లభించజాలదంటూ, 1965 జులైలో యీ కళాశాల ప్రారంభింపబడగలదనే ఆశిస్తున్నానని శ్రీ రఘునాథ్ సింగ్ తెలియజేశారు.

విశాఖపట్నము, దక్షిణాఫ్రికాలోని డర్బన్ రేవులోలాగున్నా యీరేవు అభివృద్ధికీకరణమైన భారతీయ ఇంజనీర్ల ప్రతిభను ఆయన కొనియాడారు. అయితే ప్రస్తుతమంగా విశాఖపట్నంవద్ద ప్రారంభించబడిన నౌకా నిర్మాణపరిశ్రమ తాజేటి నడకనడుస్తున్నదన్నారు. రెండవ నౌకానిర్మాణ కేంద్రం కొచ్చిన్‌లోను, మూడవది గోవాలోను వెంకొనబడగలదని శ్రీ రఘునాథ్ సింగ్ తెలిపారు.

భారతదేశంలో అనేక ఉద్యోగార్మాగారాలు నెలకొని ఉండగా నౌకానిర్మాణానికి రావలసిన కర్మాగారాలు ఉక్కును బంగారుతీగెలా నుంచి దిగుమతి చేసుకోవటం సమర్థనీయం కాదన్నారు.

హోమియోపతి

వైద్యములో అతి ముఖ్యమైన తెలుగు పుస్తకము ఇటీవలే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, మద్రాసు వారిచే ప్రచురింపబడినది.

* హోమియోపతి పరిచయ గ్రంథము *

రచయిత :- పి. రాజగోపాలరావు

180 పేజీలు కాలికో బైండు || ధర: రు. 2/- వి.పి.పి. రు. 1/- అదనం. ఎం.ఒ. ద్వారా రు. 3/- పంపినవారికి రిజిస్టర్డ్ పోస్టులో ఒక కాపీ పంపబడును. ఒక నెల దినముల వరకు మాత్రము రు. 1/- పోస్టేజి ఉండదు. అమెరికన్ & జర్మన్ హోమియో మరియు బయో మందులు లభించును.

Indian Institute of Homoeopaths, 6,Stringers Street, Madras-1

-GP

పూల్వూర్‌లో 10 మంది పోటీ

ఆల్వాబాద్, అక్టోబర్ 24 : నెహ్రూ నిర్యాణం కారణంగా పూల్వూర్‌నుంచి లోక్‌సభకు జరుగుతున్న బైఎలెక్షన్‌కు మరి ఆరుగురు అభ్యర్థులు నేడు (చివరరోజు) నామినేషన్లు దాఖలుచేశారు. శ్రీమతి విజయలక్ష్మితోసహా మొత్తం 10 మంది పోటీచేస్తున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు 29 వరకు గడువుంది. పోలింగ్ నవంబర్ 22 న జరుగుతుంది.

మీ కోసమే తయారైనది...

కొత్త లైఫ్‌బాయ్

చూడండి మీప్రియమైన లైఫ్‌బాయ్ కొత్త సొంపు, సుందరమైన కొత్త కాగితపు పైమూత, పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకారంగల బిళ్ళ, మీకోసమే తయారైందనిపించుతుంది. ధనిత్రో స్నానం మీకు ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. కొత్త లైఫ్‌బాయ్ పట్టును నేడే కొనండి !

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యమువున్నది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి.

పరిశుభ్రమైన, తాజా, రు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. ... at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Mad... S. Sambhu Prasad. Phone: Madras: 29766, 29767 & 21747; Hyd...